వేదాంగాలు

# సంఖ్యా శాస్త్రము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# పరిచయము

పూర్వము మన దేశములో సంఖ్యాశాస్త్రము ప్రచారములో నున్నటుల మనకు గొన్ని పుస్తకముల వలన దెలియు చున్నది. కాని ప్రస్తుతకాలములో నెక్కడను కన్పట్టుట లేదు. తెలుగులో సంఖ్యాశాస్త్ర గ్రంథములుకూడ విశేషముగా లేవు. కొన్ని పల్లెటూళ్లలో సంఖ్యలతో ప్రశ్నలు మొదలగునవి చెప్పుట నేటికిని ఆచారముగా నున్నది. పలుతావులలో నేను చూచియుంటిని కూడను. ఆంగ్లభాషలో సంఖ్యాశాస్త్ర గ్రంథము (Numerology) లనేకము లున్నవి. గ్రీసు, జర్మని, ఇంగ్లండు దేశములలో నీశాస్త్ర మధికముగా నున్నది.

సంఖ్యాశాస్త్రమునకును, జ్యోతిషశాస్త్రమునకును చాల సంబంధమున్నది. జాతక, సిద్ధాంతభాగములు దెలిసినవారి కీయది కరతలామలకము. సంఖ్యలనుబట్టి జన్మలగ్నమును నిర్ణయించ వచ్చును. జననకాల తేదీ తేలికగా దెలుసుకొనవచ్చును. ఒక సంఖ్య అడిగి మానవుని జీవితమంతయు స్థూలముగా చెప్పవచ్చును. ఈ భాగము లన్నియు నీ చిన్నపుస్తకములో వ్రాయలేదు. పాశ్చాత్య సంఖ్యాశాస్త్రజ్ఞు లెవరును యీవిషయముల గూర్చి వారి పుస్తకములలో వ్రాయలేదు. ఈపుస్తకము వలన సంఖ్యాశాస్త్రముమీద పాఠకుల కభిమానము కలుగ వచ్చును. రెండవ పుస్తకములో అన్నివిషయములు వ్రాసి తెలుగు అక్షరములకు సంఖ్యలిచ్చితిని. దీనియం దాంగ్లాక్షరములకు మాత్రమే యిచ్చి యుంటిని. ఆంగ్ల తేదీలనుబట్టి ఫలితములు చూచుకొనవచ్చును. తేదీలు లేనివా రాంగ్లభాషలో పేరులు వ్రాసుకొని (వ్యావహారిక నామములు) ఆ సంఖ్యలకు ఫలితములు (31 సంఖ్య తరువాత) చూచుకొనవచ్చును. పేరులు అనుకూలముగా లేనియెడల సరిచేసుకొన వచ్చును.

ఈ పుస్తకము వలన గృహ, వాహన (మోటారు) సంఖ్యల ఫలితములు తెలుసుకొనవచ్చును. అనుకూల ప్రతికూల తేదీలు, మాసములు, సంవత్సరములు ఇచ్చియుంటిని. ఏయే తేదీలు గలవారికి ఏయే వజ్రాలు (Diamonds) సరిపోవునో అదియు ప్రశ్న చెప్పు విధానమును వ్రాసితిని. దానిననుసరించి ప్రతివారును ప్రశ్న చెప్పవచ్చును. కొంతవరకు స్త్రీలకుగూడ సంఖ్యల ఫలితములు వ్రాసితిని. రెండవ పుస్తకమున విశేషముగా వ్రాసియుంటిని. ఈ గ్రంథ మింగ్లీషు గ్రంథములనుండియు ననువదించినది కాదు. కేవలము నా అనుభవము.

పాఠకులు దయయుంచి, నాయీపుస్తక మెంతవర కుపకరించునో తెలియజేయ ప్రార్థన. ఇందు వ్రాసిన కేవలము భావమునకే ప్రధానము కాని భాషకు మాత్రము కాదు. భాషావేత్తలు మన్నించెదరు గాక. సంఖ్యాశాస్త్రజ్ఞు లిందుగల ప్రమాదములను తెల్పిన రెండవ ముద్రణమునందు సవరించుకొందును.

కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి

# వి ష య ము


| | | |
|---|---|---|
| 1 | గ్రహములకు సంఖ్యలు | 1 |
| 2 | ఆంగ్లాక్షరములకు సంఖ్యలు | 2 |
| 3 | అక్షరముల సంఖ్యలను సులభముగా జ్ఞాపకముంచుకొను మార్గము | ” |
| 4 | ఆంగ్ల తేదీలలో జనించినవారి ఫలితములు | 3 |
| 5 | ఆంగ్ల మాసములలో బుట్టినవారి ఫలితములు | 84 |
| 6 | ప్రశ్నచెప్పు పద్ధతి | 104 |
| 7 | గృహ సంఖ్యలు | 108 |
| 8 | వ్యాపారము లొనరించువారు తమ కంపెనీలకు పేరుపెట్టుకొను విధానము | 116 |
| 9 | వ్యాపారముల కనుకూలమగు సంఖ్యలు | 117 |
| 10 | తేదీలలో అనుకూలములు, మిశ్రమములు ప్రతికూలములు | 119 |
| 11 | అనుకూలములగు నెలలు | 121 |
| 12 | జనన తేదీలనుబట్టి ముఖ్యమార్పులను సూచించు సంవత్సరములు | 122 |
| 13 | స్త్రీల సంఖ్యలు | 123 |
| 14 | నవరత్నాలు | 125 |

ఓం

# సంఖ్యా శాస్త్రము

జ్యోతిష శాస్త్రమునందు నవగ్రహములు. సంఖ్యా శాస్త్రమునందు 9 సంఖ్యలు. ఈ తొమ్మిదిసంఖ్యలు 9 గ్రహములకు వాడుదురు.

## గ్రహములకు సంఖ్యలు

| | | |
|---|---|---|
| 1 — రవి | 4 — రాహువు | 7 — కేతువు |
| 2 — చంద్రుడు | 5 — బుధుడు | 8 — శని |
| 3 — గురుడు | 6 — శుక్రుడు | 9 — అంగారకుడు |

(1—4 రవి, 2—7 చంద్రుడు.)

## ఆంగ్లాక్షరములకు సంఖ్యలు

| | | |
|---|---|---|
| A - 1 | J - 1 | S - 3 |
| B - 2 | K - 2 | T - 4 |
| C - 3 | L - 3 | U - 6 |
| D - 4 | M - 4 | V - 6 |
| E - 5 | N - 5 | W - 6 |
| F - 6 | O - 7 | X - 7 |
| G - 3 | P - 8 | Y - 1 |
| H - 5 | Q - 6 | Z - 6 |
| I - 1 | R - 2 | |

**H** ఇది నొక్కి పలికిన **8**

## అక్షరముల సంఖ్యలను సులభముగా జ్ఞాపక ముంచుకొను మార్గము

| |
|---|
| A, I, J, Y, - 1 |
| B, K, R, - 2 |
| C, G, L, S - 3 |
| D, M, T, - 4 |
| E, H, N, - 5 |
| F, Q, U, V, W, Z - 6 |
| O, X - 7 |
| P, - 8 |

# ఆంగ్ల తేదీలలో జనించినవారి ఫలితములు

## 1

ఈసంఖ్య, సంఖ్యాశాస్త్రమున కంతకు తండ్రి వంటిది. సాధారణముగ ఈ తేదీన పుట్టిన మనుజుడు ప్రతివిష యము నందును, తెలివితేటలు కలిగి ప్రపంచములో కీర్తి నార్జించును. ఈ తేదీన జనియించినవార లన్ని శాఖలయందును కలరు. హూణవిద్యా పారంగతు లవుదురు. గీర్వాణభాష యందు ప్రసిద్ధికెక్కిన పండితశ్రేష్ఠు లుండిరి. భౌతిక, రసాయనిక పదార్థవిజ్ఞాన శాస్త్రవేత్తలు, గొప్ప రాజకీయవేత్తలు, సంఘసంస్కర్తలు, కవులు, గాయకులు, డాక్టరులు నుండిరి. లలితకళలయందు ప్రవేశము గలవారు కానవచ్చుచున్నారు. భాషావిషయములలో నభిమానము కలిగియుందురు.

యంత్రములు, వస్తువులు, సువాసన ద్రవ్యములు, నూతనముగా నిర్మించు వారుందురు. వీరిది కుశాగ్రబుద్ధి. ఎంతటి కఠినవిషయమైనను నిమిషములో సాధించగలరు. వీరు గతించినను వీరిపేరు ప్రపంచములో చిరస్థాయిగా నుండగలదు. వీరిని భగవంతునితో సమానముగా నర్చించు వారుందురు. లోకోత్తర చరితులై, అసమానములగు కార్యముల సాధించు వారగుదురు. తత్వవిచారపరులై యోగుల వలె భగవధ్యాన తత్పరులై యుండగలరు. ఇతరుల నాకర్షించు వారగుదురు.

బలవంతులై వీరులు కాగలరు. వీరి జాతకములలో రవి యోగ కారకుడు. రాహుదశ వచ్చిన పూర్తిగా యోగించును. అంతర్దశలలో మిశ్రమముగా నుండును. ముద్రాక్షరశాలలు స్థాపించెదరు. కొందరియొద్ద మోసము లెక్కువగా నుండును. వీరితో కలిసి వ్యాపారమొనరించిన యితరులకు నష్టము వచ్చును. పుస్తక వ్యాపారములు చేయుదురు. ఎంతటి దుర్మార్గ కార్యములైనను త్రుటిలో చేయువారుందురు. ఈ సంఖ్యలోసన్మార్గులు,దుర్మార్గులునుందురు.ఏవిషయమందైనను (మంచిగాని, చెడుగాని) ఆరితేరిన వారుందురు. విరోధము లెక్కువ.

## 2

ఈ సంఖ్యకూడ 1వ సంఖ్యవలె నుండును. 1వ సంఖ్య సంఖ్యలన్నిటికి తండ్రివంటిది. 2వ సంఖ్య తల్లివంటిది. అధికారము పూర్తిగా కలిగియుందురు. గౌరవ జీవనము కలవారగుదురు. ప్రపంచ పరిస్థితులలో వీరికి బాగుగా కలిసివచ్చును. సాధారణముగా 2సంఖ్య కలవారు యెక్కుడుగా ప్రయాణము లొనరించు చుందురు. ప్రయాణమూలముగా ధనలాభము చేకూరగలదు. వీరికి సముద్రయాన ముండ వచ్చును. ఒక్కొక్క సమయములో నాకస్మిక ప్రమాద ములకు లోనగుదురు. మరియు వీరలకు నీటిగండములు మొదలగునవి ఉండగలవు. పాములు, కుక్కలు, మొదలగు

వానివలన నమితమగు భయముకలవార లగుదురు. బ్రతికి యున్నంతకాలము పేరుప్రతిష్ఠలు కలవార లగుదురు. వీరిలో రాజకీయవేత్తలు, విద్యావంతులు, నధికారవంతులు, వైద్యులు నుందురు ఈసంఖ్యగలవార లేదోవృత్తియందు విశేషముగా పేరు సంపాదించెదరు. వైద్యులుగా నుండిన శస్త్రచ్ఛేద ములలో నెక్కుడు గౌరవమ సంపాదించెదరు. న్యాయ వాదు లైనయెడల నమితముగ క్రిమినల్ కేసులలో పేరు సంపాదించెదరు. రాజకీయ వేత్తలైన ప్రపంచము నంతను గగ్గోలుపరచునంతటి మహాపురుషులగుదురు. శాంత స్వభా వులు. వాక్కు సౌమ్యముగానుండును. వీరలతో గూర్చొని మాటలాడుటకు ప్రతివారికి సంతసముగా నుండును. పరోప కారబుద్ధి వీరి కెక్కుడుగా నుండును. చిన్నతనములో విద్యా విఘ్నము లుండగలవు. పితృ, మాతృ మారకములలో నేదియో యొకటి బాల్యములో గొందఱకు జరుగగలదు. తాము స్వంతముగా ధనార్జన మొనరించెదరు. వీరలలో గొందఱను భగవానునితో సమానముగా ప్రజలుపూజించెదరు. విదేశ సంచారములు, జలముమీద ప్రయాణములు వీరికి తరచుగా గలుగుచుండగలవు. పూర్ణాయుర్దాయము కలవార లగుదురు.వీరిలో చాలమందికిగ్రామోద్యోగములు, (కరణము, మునసబు) కలుగగలవు. పొగాకు వ్యాపారములు, పొగాకు సంబంధించిన నేవ్యాపారమైనను చేసిన అనుకూలించును.

దానివలన ధనవంతులు కాగలరు. వీరికి చంద్రుడు పూర్తిగా యోగించును. జన్మలగ్నములో చంద్రుడు శుభుడు.

# 3

వీరలకు పారమార్థికపు చింతనలు విశేషముగా నుండ కలవు. వేదాంత విచారము, తర్కశాస్త్రమునందు ప్రవేశము గలవార లగుదురు. వీరలకు వాదోపవాదము లొనరించుట యందు నేర్పరత్వ ముండును. ధనార్జన మొనరించుటకు యత్నించు చుందురు. అత్యాశ కలవా రగుదురు. ఇతరులు సరితో తగవులాడు చుండెదరు. మరియు బాల్యమందు విద్యా విఘ్నము కలవార లగుదురు. ఇతరులను సాధించుటలో వీరు నేర్పరులై యుందురు. 3 వ వత్సరములోను, 30 వ సంవత్సరములోను వీరికి గొప్ప ప్రమాదమగు రుగ్మత గాని, మరి యేదైన కష్టముగాని సంభవించును. వీరు వర్తకము మొదలగు నవి యొనరించిన తీవ్రమగు పోటీలుండకలవు.

వీరలకు జ్యోతిషమునందు నెక్కుడగు నభిమాన ముండును. సాహిత్య ప్రపంచములో విశేషముగా రాణించరు కాని చదువుకొనిన వా రని పేరు సంపాదించెదరు. వీరలకు వ్యవహారజ్ఞానము బాగుగా నుండ కలదు. తన్మూలముగా ధనలాభ ముండును. వ్రాత మూలముగా ధనసంపాదన మొనరించెదరు. కోపము కలిగినవారు కాగలరు. సాధారణముగా

మాతృభాషయందే గాక, యితర భాషలయందుకూడ పాండిత్యము కలవారు కొందరుందురు. వీరిలో పౌరాణికు లుందురు. స్వభావముగా వీరుసజ్జనులగుదురు. సజ్జనసహవాసమే సర్వదా వీరికి వుండును. బహుసంతానము కొందఱి కుండును. స్త్రీసంతానము అదృష్టవంతులై యుందురు. వీరికి భూవసతు లుండును. పూర్ణాయుర్దాయము కలవార లగుదురు. 66 సం॥లో వీరికి గండ ముండును. 62 సం॥ లో వీరికి నేత్ర వ్యాధి యుండును. 3 సం॥ము నుండియు 6 సం॥ వఱకు ఆరోగ్యము బాగుండదు. కొందఱు పితలాటకపు స్వభావము కలిగి యుందురు. కళత్రనష్టము కలిగినవారు కావచ్చును.

నా అనుభవములో ముద్రాధికార యోగము కలిగిన వారలు, ప్రతిశాఖయందును నుద్యోగము లొనరించువారు వీరిలో పెక్కురు గలరు. ఉపాధ్యాయులుగా వీరు కీర్తిని సంపాదించెదరు.

27సం॥ వచ్చుసరికి, వీరికివిద్యయంతయుపూర్తి యగును. ఉద్యోగములలో ప్రవేశించెదరు. కొందఱకు అకస్మాత్తుగ ధనలాభ ముండును. ఉద్యోగములు మొదలగునవి ఖాయము లగును. రిజిస్ట్రేషను డిపార్టుమెంటు నందు పెద్దయుద్యోగములు చేయుదురు. పై అధికారుల మన్ననలను పొందెదరు. క్రమ

ముగా వృద్ధికి వత్తురు. కొందఱకు పితృధన ముండును. దాని వలన ఖ్యాతి గాంచెదరు.

వీరలకు గురుడు పూర్తిగా యోగించును. వీరి జన్మ లగ్నములో గురుడు ఉచ్చయందుండి యోగించును.

## 4

సామాన్యముగా, వీర లమితమగు పట్టుదల, కోపము కలిగిన వార లగుదురు. తమ కులధర్మములను విడనాడి, పర ధర్మముల నాచరించు వారగుదురు. ఆచార మనునది వీరియం దుండదు. ప్రతివారిని విమర్శించు చుందురు. అంతగా పాపభీతి యుండదు. కొందఱు మత్తుపదార్థములయం దాసక్తి కలిగి యుందురు. రక్తనేత్రములు కలిగి చూచువారల కొక్కొ క్కప్పుడు భయము కలిగించు రూపము కలవార లైయుందురు. మ్లేచ్ఛులతోడను, విదేశీయులతోడను, లేక విదేశసంబంధ మగు వస్తువుల వ్యాపార మొనరించు వా రగుదురు. 10వ సంవ త్సరమునందు కొంత మార్పు కనిపించును. 16 వ సంవత్సరము నుండియు ప్రపంచ విషయములలో అనుకూలముగానుండును. 22 సం॥ము మంచిది కాదు. కొందఱకు 24 సం॥ము వెళ్లు వఱకును యేమియు బాగుగా నుండక, కష్టములకు లోనగు చుందురు. పురాణవిద్యయందు వీరికి పాండిత్య ముండును. లెక్కలలో తెలివి తేటలు కలిగిన వా రగుదురు. వైద్యవృత్తిలో

రాణించెదరు. ఇతర భాషలయందు ప్రవేశము కలిగినవా రగుదురు. ప్రభుత్వ సంబంధమగు నుద్యోగము లుండును. సామాన్యముగ నీసంఖ్య కలిగినవారు భాగ్యవంతు లగుదురు కాని, తఱచుగా నష్టములు కలుగు చుండును. యత్నించిన కార్యములు వెనువెంటనే కలిసిరాక, ఆలస్యముగా జఱుగు చుండగలవు. వీరలకు వ్యాపారములో నభిమాన ముండును. సాధారణముగా భీమాకంపెనీలలో నుద్యోగములు కలిగి యుందురు. గుమాస్తా యుద్యోగములకు వీరు బాగుగా అను కూలించెదరు. నేత్రవ్యాధి కలిగినవా రగుదురు.

వీరిలో కొందఱతి గర్వము గలిగినవారలై కన్ను మిన్ను గానకుండ సంచరించు చుందురు. వ్యభిచారు లగుదురు. కంట్రాక్టులు మొదలగునవి యొనరించి, పరులవలన బాధలు పొందుదురు. నీచముగా సంపాదించిన ధనము కలవా రగుదురు.

ఇతరులను సాధించుటకు బూనుకొనిన, అంతు జూచిన గాని విడువరు. ఉపకారము చేయదలంచినను అంతియే. వీరిలో ననేకులు స్త్రీలకు స్వాధీనులై, తమ ఆస్తులను పోగొట్టు కొనినవారును, ఉద్యోగములు పోగొట్టుకొనిన వారును పెక్కు చోట్ల గలరు. 34 సం॥ లో వీరికి ప్రభుత్వ మూలముగా

గాని, ఇతరుల వలనగాని గొప్పయుపకారము జరుగ గలదు. 40 సం॥ పూర్తిగా యోగించును. 53 సం॥ముల వఱకు ఆయుర్దాయ ముండును. 28 సం॥లో క్షాయమగు, నుద్యోగ ముండును. పితృభాగ్యము నష్టమగును. నీరితగులచేత పోషించ బడుదురు. ఇంతరుల వలన కొందఱు విద్యావ్యాసంగ మొన రించెదరు. వీరిలో ప్రసిద్ధులగు వైద్యులుకూడ నుండిరి. తన్మూలము న ధనార్జన ముండును. వీరిలో మహా విప్లవకారు లుందురు. ప్రపంచమునంతను గగ్గోలు పఱచునంతటి శక్తి యుండును. పర్వతారణ్య సంచారము లుండగలవు. వీరి కీర్తి చిరస్థాయిగా నుండును. వీరికి రాహువు యోగించును. రవిదశ అనుకూల ముగా నుండును.

# 5

వీరు సామాన్యముగా సౌమ్యస్వభావము కలిగి మృదువగు వాక్కు కలవార లగుదురు. కాని చిర్రు బుర్రులాడు స్వభావము కలిగి, ఆలోచనలు లేకయే కయ్యములకు కాలు ద్రవ్వుచుందురు. వీరు వ్యాపారము, వ్యవసాయము మొదలగు వానియందు అపేక్షకలిగి యుందురు. ప్రపంచ పరిస్థితుల యందు విశేషమగు పిరికివారలై యుందురు. 5 వ తేదీ పగలు పన్నెండు గంటలకు గాని, రాత్రి 12 గంటలకు గాని జనన మైన వారలకు పోలీసుశాఖయందు పెద్దయుద్యోగములు

కాని, ఆదాయపు పన్నులశాఖ (Income tax) యందుకాని, పెద్దయుద్యోగములు కలిగి యుందురు. కొందఱకు పోస్టల్ డిపార్టుమెంటునం దుద్యోగము లుండవచ్చును. ఈసంఖ్య కలిగిన వారు స్థూలశరీరులై పొట్టిగా నుండువారలు కావచ్చును.

వీరిలో రాత్రి జన్మము గలవారలన్ని భాషలయందును ప్రవేశము కలవారలై, సౌమ్యస్వభావము కలిగి, అధికార వంతులై సంగీత, సాహిత్యములయం దభిమానము కలిగి యుందురు. వైద్యులై పేరు గాంచెదరు. ఇంజనీరింగు శాఖలో దరుచుగా నుద్యోగములు చేయుచుందురు. క్రమముగా వృద్ధికి వత్తురు. దైవభక్తి అమితముగా నుండును. పురాణకాల క్షేపములు వీరికిష్టము. ఏకాంతజీవనమునం దెక్కుడు అభి మానము కలిగి యుందురు. వీరికి గళత్రసుఖ మంతగా నుండక అపుడపుడు కళత్రమువలన కష్టములు, నష్టములు కలిగి మనో చాంచల్య మేర్పడును.

సాధారణముగా వీరికి భూవసతి యుండును. ధనము మంచినీటివలె ఖర్చు చేయుదురు. అదిసద్వ్యయముగానుండును. వీరి కధికార మొకమారు చేకూరక, వయస్సు వచ్చిన పిమ్మట లభియించును. గొప్ప పలుకుబడి కలవార లగుదురు. సత్సంతానము కలవారలగుదురు. వీరలజాతకములలోబుధుడు పూర్తిగా యోగించును. దశాంతర్దశలలో అధికారముగాని

ధనలాభముగాని కలుగును. కాని పెద్ద జబ్బు చేయగలను. సంతానము నష్టమగును. భూగోళ, ఖగోళ శాస్త్రములు తెలిసినవార లగుదురు.

# 6

వీరలకు 5 వ సంఖ్యలోనున్న ఫలితములు కొన్ని సరిపో గలవు. వేదాంత శాస్త్రమునందు కాని, చిత్రకళల యందు కాని ప్రవేశము కలవార లగుదురు. కవిత్వమునందు గొప్పకీర్తిని సంపాదించెదరు. కవిత్వాభిలాషులై పండితులను పోషించువారును నగుదురు. స్త్రీలయం దపేక్ష కలిగి విలాసముగా గాలక్షేప మొనరించువారలై స్త్రీమూలముగా ధనవ్యయ మొనరింతురు.మఱియు వీరలకు గళత్రమూలముగా గాని, స్త్రీమూలముగాగాని ధనలాభము లుండగలవు. వీరి స్వభావ మొక్కొక్క. సమయమందు అతిభయంకరముగా నుండును.

వీరిలో కొందఱు చిన్నచిన్న లాటరీలయందు బహుమానములు పొందెదరు. ఎలెక్ట్రికల్ యింజనీరింగులో ప్రవేశము కలవారలై, పెద్దయుద్యోగములు చేయుదురు. (Scientists) భౌతిక, రసాయనిక, శాస్త్రజ్ఞులై, నూతన యంత్రములను నిర్మించెదరు.

హరికథలు చెప్పుటలో వీరికి గొప్ప నైపుణ్యముండును. దాని వలనగౌరవము, ధనముసంపాదించెదరు. సంగీతశాస్త్రము నందు చక్కని పాండిత్య ముండును. వీరిలో సినీమాలలో నటకులుగానో, డైరెక్టరులుగానో ప్రవేశించి కీర్తిని సంపాదించెదరు. ప్రసిద్ధులగు సినీమాతారలు (స్త్రీ, పురుషులు) యీసంఖ్య కలిగినవార లగుదురు.

సామాన్యముగ వీరు పేదల యిండ్లయందు జన్మించెదరు. అన్య ఆస్తి సంక్రమించును. వీరికి 6, 15 సం॥లు మంచివి. 24 సం॥ము నుండి యోగము ప్రారంభ మగును. 33 సం॥లో గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించెదరు. 36 సం॥లో నాకస్మిక ప్రమాద ముండును. కొందఱకు 42 సం॥లో అధికారము కలుగును. సాధారణముగ 60 సం॥ముల ఆయుర్దాయ ముండును. 51 లో కొందఱకు మారకముండును.

విలాసవస్తు వ్యాపారములు వీరు చేసిన కలిసి వచ్చును. వీరికి శుక్రు డనుకూలించును. జన్మలగ్నములో శుక్రు డుచ్చ యందు సామాన్యముగ నుండును. వీరలకు వాహన సుఖము లుండగలవు.

# 7

వీరలకు దైవభక్తి, వేదశాస్త్రములయం దాసక్తి మొదలగు మంచి లక్షణము లుండగలవు. అశ్వములు,

మోటారుకారులు మొదలగు వాహనములు కలిగి యుందురు. ఎప్పుడును సంచార మొనరించువా రగుదురు. వీరల కారోగ్యము తక్కువగా నుండును. 7 వ మాసము, 7 వ సంవత్సరము, 21 సంవత్సరముల వయస్సునందు శారీరదోషము లుండగలవు. భవిష్యత్తునుగూర్చి ఎప్పటి కప్పుడు వీరల కాతురత మెండుగా నుండును. చూచు వారలకు సౌమ్యులుగా కనుపించెదరు గాని, హృదయము మాత్రమతి గంభీరమై యుండును.

రసవస్తువులు, విలాసవస్తువులు (Fancy articles) నూనెలు మొదలగునవి తయారొనరించు నేర్పరులై యుందురు. ఈ వృత్తి వలన ననేకులు జీవించెదరు. సాధారణముగ వీరలు భీమాకంపెనీలలో నుద్యోగము కలిగినవార లగుదురు. వర్తకములో ధనము సంపాదించెదరు.

కొందఱు గ్రంథకర్త లగుదురు. సాధారణముగ నేదియో యొకవృత్తిలో ప్రవేశించి, తన్మూలమునజీవించెదరు. హృద్రోగము తరుచుగా వీరి కుండగలదు. కొందఱకు దగ్గు వ్యాధి వుండి దాని వలనబాధ పొందు వా రగుదురు. కొందఱకు నీటిగండము లుండగలవు. వీరలకు చంద్రకేతువులు శుభులు. ఆ దశలలో బాగుండును. కేతువు పూర్తిగా యోగించును. వీరిలో గొప్ప శాస్త్రవేత్త లుందురు. భౌతిక రసాయనిక

శాస్త్రములలో నారితేరిన పాండిత్యము కలిగినవారలై నూతన యంత్రములను నిర్మించునంతటి శక్తికలిగి మహా మేధావంతులై ప్రపంచములో గొప్పకీర్తిని ఆర్జించెదరు. సాధారణముగ వీరు పేదల యిండ్లయందు జన్మించెదరు. కాని విద్యావంతులకు జనియింతురు. హూణవిద్యలో నసాధారణమగు పాండిత్య ముండును. ఉపాధ్యాయ వృత్తిలో గీర్తిని సంపాదింతురు. ఆయుర్దాయసంతు లగుదురు.

# 8

సామాన్యముగా వీ రతిబలవంతులగుదురు. బలవంతులు కాకపోయినను ధైర్య సాహసము లపరిమితముగా నుండ కలవు. హూణవిద్యగాని మరి యేయితరవిద్యల యందుగాని ప్రావీణ్యము కలవార లగుదురు. విద్యా విషయములలో బారితోషికములు పొందువార లగుదురు. ఆటల (Sports) యందు విశేషాభిలాష కలిగినవారలై, తన్మూలముగా ధనలాభ నష్టములు కలిగి యితరులచే పోషింపబడు వార లగుదురు. ఇతరుల కుపకార మొనరించుట వీరికి సామాన్యముగా గిట్టదు. సాధారణముగ నీ సంఖ్య కలిగినవారలు ప్రభుత్వాధికార ములు కలిగినవారలై, డాంబికమగు స్వభావము కలిగి యుందురు. ధనసంపాదనకై, అనేకములగు నుపాయముల నాలోచించుచుందురు. ఒకొ్కక్క సమయములో వీర లతి

భయంకరములగు కార్యములు చేయుచుందురు. పాశ్చాత్య సంఖ్యాశాస్త్రజ్ఞులు యీ సంఖ్య కలిగినవారిలో కొందఱు విప్లవకారు లుందురనియు, హత్యలు గావింతురనియు హత్య గావింపబడుదు రనియు కూడ వ్రాసినారు.

ఇనుప వస్తువులు చేయుటగాని, మరమ్మతులు చేయుట గాని అనిన వీరికభిమానము. గడియారములు, గ్రామఫోనులు, ఇంజనులు చేయువారుగా కొందరుందురు. మోటారు డ్రైవరులు, ఇంజను డ్రైవరులు కూడ నగుదురు.

ఈ తేదీన సాయంతసము జనించినవారిలో, వేద శాస్త్రములయం దాదరము కలవారలు, వేదాంతశాస్త్రజ్ఞులు, న్యాయశాస్త్ర, రాజకీయవేత్తలు, దయార్ద్రహృదయులు పెక్కురుగలరు. వీరిలో వ్యాకరణశాస్త్ర పండితు లుండిరి. వీరరసము గలిగిన గ్రంథములు వ్రాయు కవులుండిరి. వీరికి 8, 17 సంllలో మార్పువుండును. 26 సంllలో ఉద్యోగములు మొదలగు శుభములు కలుగ గలవు. 30 సంllము ఆస్తి విషయ ములలో బాగుండదు. తక్కిన విషయములలో యోగించును. 37 సంllము యోగించును. 62 సంllములో మారకము. కొందఱకు 35 సంllములో నంగవైకల్యము కలుగ గలదు.

ఫుట్ బాల్ ఆడుటలో నేర్పరు లుందురు. పత్రికా సంపాదకులుగాను, సినిమా డైరెక్టరులుగాను కొందరుందురు.

సినీమా నటకు లుండురుగాని, అంతగా పేరుప్రతిష్ట లుండవు. వీరలకు శనిదశ యోగించును. జన్మలగ్నములో శని బాగుగా నుండును.

ఈసంఖ్య గలవారలకు భీమాకంపెనీలలో నుద్యోగము లుండ గలవు. కొందఱు అద్దాని మూలమున ధనవంతులు కా గలరు. మఱికొందఱు, తమయాస్తి నంతను పోగొట్టుకొనువా రగుదురు. వీరిలో త్రాగుబోతులు, వ్యభిచారులు అనేకము లగు దురభ్యాసము కలవారు నుందురు. 36, 37 సం॥ములలో కొంత మార్పు కలుగును.

# 9

వీరలకు గణితశాస్త్రమునందు గాని, జ్యోతిషమునందు గాని ప్రవేశ ముండగలదు. విద్యావిషయములలో నపుడపుడు వీరల కవాంతరములు సంభవించినను,తుదకు జయము లభించి ప్రపంచములో గీర్తివంతులు కాగలరు. వీరి కాకస్మిక ప్రమా దములు అనగా వాహనముల వలనగాని, కత్తి మొదలగు వానివలన గాని, రణముల వలనగాని అపాయములు సంభ వించ గలవు. ఈసంఖ్య కలవారలకు దమజీవిత మధ్యకాలము నందొక శస్త్రచ్ఛేదము సాధారణముగ జఱుగ గలదు.టైపు రైటింగు, షార్టుహాండు మొదలైన వానియందు ప్రావీణ్యము కలిగిన వారలు కాగలరు. వీరింజనీరింగు డిపార్టుమెంటు నందు

ఉద్యోగములు తఱుచుగా జేయుదురు. స్వభావము కఠినముగా నుండును గాని దయాదాక్షిణ్యము కలవార లగుదురు. ఇతరుల కుపకారములు చేయుట అనిన వీరికి కడుసంబరము. స్త్రీలు చెప్పిన మాటలు వినువా రగుదురు.

రివిన్యూ డిపార్టుమెంటునందు ఉద్యోగములు (పెద్దవి) చేయుదురు. క్రూరశిక్షలు విధించుట, క్రూరముగా సంచరించుట వీరిలో మధ్యాహ్నము జన్మించిన వారల కుండును. భూస్వాము లై వ్యవసాయము లొనరించుచు కన్నుమిన్ను గానక దేశాల వెంబడి సంచరించు వారలు పెక్కురు గలరు. కొందఱు సంఘ సంస్కర్త లై, వితంతువులకు శరణాలయములు గాని, వారిని బాగుపఱచుటకు గాని విద్యాసంస్థలు స్థాపించి, స్త్రీస్వాతంత్ర్యాభిలాషు లై అనేక కష్టములకు బాలై కీర్తి శేషు లగుదురు. వీరికి 9 సం॥ము నుండియు, 18 సం॥ము వఱకు విద్యాభ్యాసంగము. 20 నుండి 27 సం॥ము వఱకు మంచి యోగము. 33 సం॥లో భూలాభముగాని, అకస్మాద్ధనలాభము గాని వుండకలదు. 42 సం॥ములో అధికారాభివృద్ధి యుండును. పగలు పన్నెండు గంటలకు జన్మించిన వారలకు 45 సం॥ములో వాహనప్రమాద ముండవచ్చును.

కొందఱకు 24 సం॥ములో గళత్రనష్టము. తన్మూలమున ధన నష్టము, మనోచాంచల్యము కలుగవచ్చును.

కొందఱు పేదయిండ్లయందు జన్మించి, గ్రంథవిక్రయము వలన, గొప్పభాగ్యవంతులైనవారు ఉండిరి. వీరి జాతకములలో నంగారకుడు యోగించువా డగును.

## 10

వీరలకు పుణ్యాపాప ఫలితములు సమానముగా నుండ కలవు. కొంతకాలము మంచిది గాను, కొంత కాలము వక్ర ముగాను నుండి మిశ్రమముగా నుండును. వీరల విషయములో ఫలిత మిదమిద్ధమని తేల్చుట కవకాశ ముండదు. అన్ని విష యములయందును ప్రవేశము కలవా రగుదురు. వీరికి అదృ ష్టము బోనులో బంధించిన సింహమువలె మాటుమణగి యుండును. వీరికి 23 సం॥లు దాటినగాని యేవిషయము నందును యోగించదు. కొందఱు 23 సం॥ల వఱకు పితృ భాగ్యములన ననేక భోగముల ననుభవించెదరు. వివాహాది శుభకార్యము లపుడే జఱుగ గలవు. 17 సం॥ములో వీరికొక మార్పు వుండును. 28 సం॥ము నుండి 33 సం॥ము లోపల ప్రాపంచ పరిస్థితులలో గొప్ప మార్పు వీరికి కలుగ గలదు. కొందఱకున్న ఆస్తి పోవును. కొందఱ కధికారము, ధన లాభము చేకూరును. సాధారణముగా వీరికి 55 సం॥ములో మారక ముండును. వీరికి ప్రభుత్వాధికారులతో సంబంధ మెక్కుడుగా నుండి ఉపకారాపకారములు జఱుగుచుండ

గలవు. 9 సంఖ్యలోనుండు కొన్ని ఫలితములు వీరికి సరిపో గలవు. వీరివాక్కుఅతి కఠినముగా నుండును. ఒకొక్కసమయ మందు వీరలతో మెలగు యితరులకు కష్టములుగాని,నష్టములు గాని సంభవించ గలవు.

వీరికి బూతులాడు టనిన కడుంగడు సంతసము. ఎంత వారిని లక్ష్యపెట్టక తూలనాడు చుందురు. సాధారణముగ వీరలకు విరోధము లెక్కుడుగానుండును. ప్రభుత్వోద్యోగములు తఱుచుగా నుండకలవు. కాని యుద్యోగములో గొందఱు కంతగా యోగించక అపుడపు డుద్యోగములు పోవుచుండును. సాధారణముగా ధనవంతుల యిండ్లయందు జన్మించెదరు. స్వంతముగా నార్జించు వారును గలరు. వడ్డీ వ్యాపారములు, ధాన్య వర్తకములు చేయుచుందురు. వీరి నోరుల కితరులు భయమొందు చుందురు. ఎక్కువ భాగము వీరిలో యింజనీరింగు డిపార్టుమెంటులో నుద్యోగములు చేసెదరు. వీరిలో కొందఱు ధనవ్యయము చేయరు. చేయలేరు కూడను. కొంధఱు ధనము సంపాదించవలెనని పట్టుదలగలిగి యుందురు. కొందఱతి సుకుమారహృదయులు. పరోపకార పారీణులు. ఇతరులవలన ఆస్తి పోగొట్టికొనిన వారలు కాగలరు. వీరలలో కుటుంబ కష్టములు తరుచుగా గలుగు చుండును. సంతాన కళత్ర విచారము లుండకలవు. వీరేదియో యొక అధికారము

సాధారణముగా గలిగియుందురు. వీరికి 57 సం॥ము మంచిది కాదు. రాజకీయముగ వీరు గొప్పవారై కాగలరు. వీరికి రవిదశ యోగించును. శుక్రుడు చాలామందికి నీచయందు గాని, వ్యయమునందుగాని యుండును.

# 11

వీరలకు అకస్మాత్తుగా నపాయములుసంభవించుచుండును. చాల ప్రమాదములకు లోనైన సంఖ్యగా దీనిని శాస్త్రజ్ఞులు పరిగణించిరి. వీరికి 2 సం॥ లోనే మాతృ సంబంధమగు కష్టము గాని, ఊపిరి తిత్తులవలన బాధగాని, (నెమోనియా) కలుగ వచ్చును. పాల వృబ్బసముండగలదు. 11వ సం॥ము నుండి విద్యావ్యాసంగము, ఆరోగ్యము బాగుగా నుండును గాని కొందఱకు నీటిగండ ముండును. వీరికి సముద్రయానము, దూరదేశ సంచారములు నుండగలవు. మఱియు ప్రయాణ ములలో ప్రమాదములకు లోనగుదురు. ఉదకమనిన వీరలకు భయము.

వీరలలో గొంద ఱతి భయంకరమగు స్వభావము గలిగి యుందురు. ఫోర్జరీ మొదలగునవి చేయుటలో సమర్థులై యుందురు. ఇతరులను మోసగించుటలో గొందఱకు దెలివి తేట లధికముగా నుండగలవు. వ్యవహారజ్ఞానము విశేషముగా

నుండును. వీరిలో గొందఱను విశ్వసించరాదు. ఇతరులచే హత్య గావింప బడెదరు.

వీరలలో గొందఱకు పోలీసు శాఖయం దుద్యోగ ముండును కుటుంబకష్టములు తఱచుగా కలుగుచుండకలవు. వీరి స్వభావము కఠినముగా నుండును. 20 సంllము వయస్సులో వీరికి విశేషమైన మార్పువుండును. కళత్రమూలముగా గొంద ఱకు కష్టములు కలుగవచ్చును. కొందఱకు గళత్ర మూల ముగా ఆస్తి సంక్రమించును. రాచకీయోద్యోగములు కలిగి ధనవంతులు కా గలరు. వీరు పిరికివారు. జన్మలగ్నములో చంద్రుడు శుభుడు.

## 12

వీరలకు మానసికములగు కష్టములు. ప్రపంచవిషయ ములలో ఎక్కుడగు ఆతురత కలిగియుందురు. వీరితరులకొఱకు తమ సర్వస్వమును ధారవోసి కష్టములకులోనై వారలను విశ్వసించుటవలన విశేషముగా నష్టములు పొందువారగుదురు. వీరలను చూచిన, యితరులెక్కువగాగౌరవ మొనరించెదరు. వీరి హృదయమతి గంభీరమైనది. ఇతరులకుపకారములొనరించు టయన నల్లేరుపై బండిగా వీరిబుద్ధి ప్రవహించును. విద్యావంతులై అన్ని భాషలలోను, ప్రవేశముకలవారగుదురు.

పూర్ణాయుర్దాయము కలవారలైయుందురు. కాని మధ్య వయస్సులో పుత్రవియోగ దుఃఖమనుభవించు వారవుదురు.

వీరలలో గొందఱకు విదేశయాత్రలు, సముద్ర యానములు, నుండగలవు. అందు ప్రమాదములుకూడ నుండ గలవు. కొందఱతిపేదవారిండ్లయందు జన్మించెదరు. కాని పిమ్మట భాగ్యవంతులుకాగలరు. మాతృవర్గమునుండి ఆస్తి సంక్రమించును. సోదర సోదరీవృద్ధివుండును. ప్రభుత్వము నందు పేరుసంపాదించి,గొప్ప అధికారము కలవారలగుదురు. పరోపకారమునకై పాటుబడెదరు. పుట్టిన పన్నెండవ మాసములో జబ్బుచేయును. 3 సం॥ లోరుగ్మత. 21 సం॥ లో గండము. తండ్రికి అనుకూలము. విద్యావిషయములో పూర్తిగాయోగించును. సాధారణముగావీరికి 70 సం॥ములు ఆయుర్దాయముండును. 62 సం॥ ము మంచిదికాదు. 57 సం॥ లో నొక మార్పు. 37 సం॥ లో స్వతంత్రయోగము. వీరిలో కొందఱు శాస్త్రవేత్తలై యుందురు. రసాయనశాస్త్రము లందును, పదార్థవిజ్ఞాన శాస్త్రమునందును, వీరికాసక్తి యుండును. వీరిలో ఖ్యాతిగాంచినకవులుండెదరు. ముద్రాధికార యోగముకలిగిన మహాపురుషులుండెదరు. వీరిలోనుపాధ్యాయ వృత్తిలో నున్నవారెక్కువగా రాణించెదరు.

వీరి జన్మలగ్నములో గురుడు యోగముచేయువా డగును. గురుదశలో నఖండయోగము కలిగినవారగుదురు.

గుమాస్తాయుద్యోగము లొనరించుచు, గొప్ప యుద్యోగముల లోనికి వెళ్లినవారు పెక్కురు గలరు.

# 13

వీరల వృత్తి నిశ్చయింప జాలనిది. అధికార గర్వము, డాంబికము కలిగియుందురు. ఇతరుల కప్పుడపుడు హాని యొనరించెదరు. తమధర్మముల విడనాడి, సంఘ సంస్కర్తల మని ప్రచార మొనరించుచు తాము హృదయము లోమాత్ర మట్టులకాక, పరులను మోసగించు చుందురు. హూణ విద్య లోను ఇతర భాషలలోను ప్రవేశము కలిగినవారలై, సభా వేదికలపై గంభీరోపన్యాసము లొసగు శక్తి కలవారలై పరులను ఆకర్షించు చుందురు. కాని పట్టుమని పదిపంక్తులు వ్రాయ నశక్తులు. వీరలకు నీచ స్త్రీ సంపర్కములు, వారల వలన ప్రయోజనములు నుండగలవు. ఎప్పుడును నధికారు లతో మాటలాడుట, వారలతో తిరుగుట, అనిన కడుంగడు నుత్సాహవంతులై యుందురు. వీరికి అదృష్టము కొంత వక్ర మార్గముగా నడచును. వీరి చిత్తవృత్తి యే మార్గమున వెడలునో, ఆ మార్గముననే నడచువారలై యుందురు. కాని పరులుచెప్పు పలుకులకులను పాటించువారు కారు. అది సవ్యమో, అపసవ్యమో వారలకే యెఱుక. పైన వ్రాసినవి పగలు జనించువారలకు—

వీరిలో గొంద అతి గంభీరహృదయులు, అసాధారణ మేధావులు నుందురు. వీరి ధైర్యము మేరు ధరాధరము. నూత్నాంశ గ్రహణ సూచకు లగుదురు. B. Com పరీక్షలలో నుత్తీర్ణులై పెద్దయుద్యోగము లొనరించుచుండువారలనేకులు కలరు. వర్తక మొనరించెదరు. మహమ్మదీయులతో సంబంధమెక్కువగానుండును. పితృసంబంధమగు ఆస్తిఅంతయు యితరులవలన నశించును. పితృసుఖమెక్కువగా నుండును. తెల్లవారు జామున జన్మించువారలు, విద్యావంతులై శాంత చిత్తులై, పరోపకారములొనరించుచు పేరుప్రతిష్ఠలు సంపాదించెదరు. వీరిలో ననేకులు కవులుందురు. వీరిలోననేకులు, తాము చదువుకొనినదానికిదగు ప్రతిఫలము పొందనేరక, కష్టములబడుచు, మనశ్చాంచల్యము గలిగి తిరుగుచుందురు. ఉపాధ్యాయవృత్తికి అనుకూలించెదరు. ఒక యుద్యోగములో నుండక, ప్రతిశాఖయందును తిరుగుచుండెదరు. పుస్తకముల షాపు పెట్టుటగాని, పుస్తకవ్యాపారులవద్ద నుద్యోగములు చేయుటగాని, వీరలలోగొందఱకుండగలదు. వీరలకు 17 సం॥ము, 30 సం॥ ము మంచిది. 35 సం॥ ము మంచిదికాదు. 22లో మార్పు కలుగును.

40 సం॥ములో నొకప్రబలమగు మార్పుకలుగగలదు. ఉద్యోగాభివృద్ధి క్రమముగాగలుగును. వీరికి సాధారణముగా

రాహువు పూర్తిగా యోగించును. బుధుడు అనుకూలముగా నుండును. వీరిలో సాముద్రికవేత్తలు, జ్యోతిష్కులు, సినిమా నటకులు, నుందురు. జన్మలగ్నములో రాహువు శుభుడు యోగించును.

## 14

వీరలకు జనవశీకరణశక్తి విశేషము. వీరలనుచూచిన యితరుల కమితమగు గౌరవము ప్రేమకలుగును. వీరుకృషి, వాణిజ్యములయందమితముగ నుత్సాహము కలిగియుందురు. వాణిజ్యములవలన ధనసంపాదనముండును. కాని ప్రమాదములకులోనగుచుందురు. కంట్రాక్టులు, చేయుటయందును, భీమా వ్యాపారములందును, మిక్కిలి ప్రావీణ్యముకలవారలై ధనవంతులుకాగలరు. పోస్టలు, యిన్ కంటాక్సు శాఖలయందు ఉద్యోగులుగానుందురు. వీరికిజ్యోతిషశాస్త్రమునందభిమానము మెండు. ప్రాణమునకు పైసకు వీరికి లంకె. వీరికి 32 సంవత్సరము బహుకష్టమైనదిగానుండును.వీరి కితరుల ఆస్తిసంక్రమించి, దానితో ధనవంతులుకాగలరు.

వీరికి భూగోళశాస్త్రమునందు పాండిత్యముండును. ఉపాధ్యాయులుగా వీరు మిక్కిలిగౌరవమును సంపాదించెదరు. ఆవృత్తిలోవీరికి, గౌరవాగౌరవములు రెండును సమముగా నుండును. ఉన్నతాధికారములోనుండి, పిమ్మటనాయధికారము పోగొట్టుకొనువా రగుదురు. ఇతరుల సహాయము వీరి

కెక్కుడుగా నుండును. అది వర్తకముగాని, కంట్రాక్టులు చేయువారల వలనగాని నుండి, తన్మూలమున గౌరవములు సంపాదించువా రగుదురు. ఆరోగ్యము మంచిది కాదు. కళత్ర మూలమైన గాని, దత్తత వెళ్లుటచే పరులయాస్తిని అనుభవించుటగాని వీరికుండును. బంధువిరోధము లుండును. సాధారణముగా పొట్టిగా నుందురు. సంగీత విద్వాంసులు, హరికథలు చెప్పువారును వీరిలో నుందురు. 14 వ సం॥ము మంచిది. 23 సం॥ములో విద్య అంతయు పూర్తి కాగలదు. 32 సం॥లో యుద్యోగములు, ఆస్తిపోవుటలు జరుగ గలవు. 36 సం॥లో అధికార నాశనము. 38 సం॥లో తిరిగి యుద్యోగ ప్రాబల్యము. 41 సం॥ము గౌరవములు. 50 లో నొకమార్పు. 58 సం॥ము మంచిది కాదు. లాటరీవలన వీరిలో గొందఱకు ధనలాభ ముండును. వీరలు స్వతంత్రముగా జీవించెదరు. బుధుడు యోగకారకుడు.

# 15

వీరలు సతతము భోగలాలసులు. "నేను గొప్పవాడనని, అధికారైశ్వర్యములు గలవాడ ననియు, నాతో సమానులు లేరనియు" తలంచుచు ఆత్మాభిమానులుగా నుండి, బ్రాహ్మణేతరుల వలన బాధలు పొందువా రగుదురు. వీరికి భార్యానురాగము మెండు. స్త్రీలయం దనురాగము మిక్కు-

టము.దీనివలన నష్టములు, కష్టములు తఱుచుగా వీరికి కలుగు చుండ కలవు. వీరలకు గవులన్నను,చిత్రకారులన్నను,శృంగార కావ్యములు చదువుటయం దన్నను, సినీమా, నాటకప్రద ర్శనము లన్నను, జ్యోతిష మన్నను అభిమానము గలిగి యుందురు. వీరలకు వాటిలో ప్రవేశ ముండును. మఱియు నగ్నస్త్రీ సౌందర్యోపాసకు లవుదురు.వీరలు నటకులు,కవులు, చిత్రకారులు, గాయకులు, న్యాయశాస్త్రమునం దభిరుచి యెక్కువ. న్యాయవాదులుగా (సివిల్) నుండి గొప్పవారైన వా రనేకులు గలరు. మఱియు వైద్యవృత్తిలో రాణించెదరు. వైద్యశాస్త్ర మంతయు వీరికి గరతలామలకము.

మఱియు శాస్త్రవేత్తలు కాగలరు. భౌతిక,రసాయనిక శాస్త్రములందు గొప్ప పరీక్షలలో గృతార్థులై కీర్తివంతులు కాగలరు. వీరలకు వాగ్వాద మొనర్చు నేర్పు ఉండకలదు. అది అసందర్భముగా నుండును. అన్యమతాభిలాషులు నవు దురు. దైవభక్తి కలిగిన వారలు నవుదురు. కొందఱు భక్తి లేకపోయినను భక్తులవలె నటించు చుందురు.విలాస వస్తువులు తయారొనరించుటలో నేర్పరు లవుదురు. ఈసంఖ్య స్త్రీలకు మంచిది. ఇది కలిగినవారు సినీమాలోకములో నెక్కువ కీర్తి సంపాదించి ధనము సంపాదించువా రవుదురు. అందగత్తె లవుదురు. వీర లెల్లఱకు డెల్లనిదుస్తు లనిన గౌరవము. 8 సం॥ లో గాని 17॥ లో గాని వీరి జీవితములో గొప్ప మార్పు

కలుగుదురు. 24 సం॥ లో విశేష గౌరవమును పొందుదురు. 42 సం॥ములు దాటిన తదుపరి ఆధ్యాత్మిక-చింతన కలిగినవార లవుదురు. సాధారణముగ వీర లదృష్టవంతులనియే చెప్ప వచ్చును. వీరలు సహజముగా దయాస్వభావులు. లాటరీ మూలమున వీరలలో కొందఱు ధనవంతులు కాగలరు.మఱియు స్త్రీధనము కలిగినవారు కాగలరు. భౌతికశాస్త్రము బోధించు నుపాధ్యాయులు అనేకులుండిరి. విద్యుచ్ఛక్తి మొదలగు వానిలో నభిమానము లుండును. (Electrical Engineers.) వీరలకు శుక్రుడు బాగుగా యోగించును. జన్మలగ్నములో శుక్రుడు మంచివాడు.

# 16

వీరు చాల మృదువైన స్వభావము కలిగిన వారలు. ఇతరుల కేమాత్రము కష్టము కలిగినను సహించలేరు. సాధారణముగ వీరలు పేదకుటుంబములో జన్మించెదరు. ఇతరుల సహాయము వలన విద్యాభ్యాస మొనరించి విద్యా, ధన, కీర్తి వంతులు కాగలరు. పండితులు,కవులు అనిన వీరి కభిమానము. వీరికి గవిత్వమందును, జ్యోతిషమందును విశేషమగు ప్రవేశ ముండును. వీరు సాధారణముగ జమీందారుల సంస్థానము లలో నుద్యోగములు చేయువా రగుదురు. భవిష్యత్కాలము వీరల కెప్పటి కప్పుడు అనుకూలముగా నున్నటుల కన్పట్టును.

గాని అనుకూలించక బాధపడు చుందురు. బంధువుల వలన నష్టములు కలిగి, బంధువిరోధు లవుదురు. వీరి కారోగ్య ముండదు. హృదయదార్బల్యము (Heart weakness) కలిగి యుందురు. వీరికి 11 సంllలో విద్యా విఘ్నము కలిగి, 17 వ సంllము వఱకు అటులనే యుండి, పిమ్మట ప్రారంభమై 24 సంllము వఱకు బాగుగా నుండకలదు. 33 సంllలో మార్పు వుండును. ఈమార్పు జీవితాంతము వఱకు నుండును. వీరికి గళత్ర మనిన గాఢానురాగము. స్నేహితుల వలనగాని,పరుల వలనగాని జీవించువా రగుదురు. స్వతంత్రాభిప్రాయములు కలిగి స్వతంత్రులుగా నుందురు. కొన్ని కొన్ని సమయము లందు నిశ్చితాభిప్రాయము లుండక, యితరుల మీాద నాధార పడియుందురు. వేదాంత శాస్త్రమనిన చెవి గోసుకొందురు. కొందఱు యత్యాశ్రమము స్వీకరించెదరు.

బాల్యములోకాని, జీవిత మధ్యకాలములో కాని, వీరికి నీటిగండ మొకటి సంప్రాప్తించ గలదు. వీరికి కామ మెక్కుడుగా నుండి ప్రతినిమేషము స్త్రీలనుగూర్చి యోచించు చుందురు. స్త్రీలతో ప్రసంగించుట గాని, పారితోషికము లీయుటగాని, ఉపచారములు చేయుటయందుగాని, ఉత్సాహవంతులై యుం దురు. కామవ్యాపారము లందు, యుక్తాయుక్త పరిజ్ఞానము లేక సంచరించెదరు. కాని వీరి నడవడి మంచిదే యగును.

అందఱితో గలసి మెలసి యుండి యితరులచే నాకర్షింపబడు వార లగుదురు. వీరికి శత్రుబాధ మెండు. ఋణములచే బాధ లొందుచుందురు. వీరన్ని విషయములందును జాగరూకులై యుండుట మంచిది. వీరలలో వీర్యనష్టము మొదలగు జాడ్యములు కొందఱ కుండగలవు. మఱియు తరుచుగా తలనొప్పిచే బాధపడు చుందురు.

ప్రాణభయము వీరి కెక్కుడుగా నుండును. ఎంతటి స్వల్పకష్టమునకును సహించలేరు. వీరిలో చోరులుకూడ నుందురు. రాజకీయముగా వీరు గొప్పవార లగుదురు. కారాగారముల కేగి కష్టము లనుభవించెదరు. వీరిలో మకరలగ్నము కలవారలై యుండిన, భార్యయెడ అనురాగము లేనివారై యుందురు. భార్య అందగత్తె యగును. కర్కాటక లగ్నము వారైన భార్యానురాగము గలవార లగురురు. భార్య అందగత్తె కాదు. ధన, విద్యాచింతన మెక్కువగా నుండును.

వీరిలో గొందఱకు వ్యవహారజ్ఞాన ముండును. దానివలన జనులను లోంగదీసుకొని కొంత ధనార్జన మొనరించెదరు. వీరలకు చంద్రకేతులు శుభులు. కేతుదశ యోగించును. కన్యాలగ్న జాతకులైన,అనాచారము కలిగినవార లగుదురు. కాని స్వతంత్రులై యుందురు.

వీరికి ప్రతి విషయమునందును ప్రవేశ ముండును. వీరి వృత్తి యిదమిద్ధ మని చెప్పుట కవకాశము లేదు. ప్రతి శాఖ లోను నుద్యోగములు చేయువా రగుదురు. గంభీరోపన్యాసము లొసగెదరు.

## 17

వీరి చిత్తప్రవృత్తి ఎవరికిని అందరానిది. గంభీర స్వభావులు. వీరి హృదయము ప్రసూనమువలె కోమలముగను వజ్రమువలె కఠోరముగను నుండును. ఏకార్యము నైనను సాధించుటకు బూనుకొనిన అది పూర్తి యగువరకును విడువరు. ఇతరులతో మెలగుచు తమ కార్యముల దాము పూర్తి యొనరించు కొందురు. వీరు ప్రతిశాఖకును బనికివత్తురు. పోలీసు, రిజిస్ట్రేషన్, పోస్టలు శాఖలలో నెక్కువగా నుద్యోగములు చేయుచుందురు. వీరు శారీరబలము కలిగి యుందురు. కుస్తీలు పట్టుట, సాహసకృత్యము లొనరించుట వీరికి వెన్నతో బెట్టినది. 15 సంఖ్య కలిగిన వారలకును, వీరలకును బద్ధ వైరము. సోదరులలోగూడ విరోధములు కలిగి సాధించుకొను చుందురు. వీరిలో చాలమంది "లిటికేంట్లు" వుందురు. ఈ సంఖ్య కలిగిన కొందఱకు, నేత్రవ్యాధికాని, కుక్షివ్యాధి కాని యుండ కలదు. పురాణవిద్యలో ప్రవేశము కలవార లగుదురు. వీరి జీవనము విద్యవలననే జఱుగుచుండును. సాధారణముగా ఆస్తి కలిగినవార లగుదురు.

వీరిలో తత్త్వవిచార పరులును, . వేదాంతశాస్త్రమునం దారితేరిన పాండిత్యము కలిగిన వారును, వేదశాస్త్రసంపన్ను లును, ప్రాచ్యాచారములను, పాటించు వారును కవులును నుండిరి. వీరిలో గొందఱు యజ్ఞయాగాది క్రతువు లొనరించు వారి యిండ్లయందు జనన మొందుదురు గాని,ఆచారహీనులై యుందురు. కొందఱకు బాల్యముననే తల్లి గతించును. సైన్య పరీక్షలలో కృతార్థులై పేరుగాంచెదరు. ఇతరుల సహాయము వలన చదువుకొందురు.24 సం॥ము నుండియు అనుకూలించును. వేదము చదువువా రగుదురు. మఱియు వీరిలో జాలమంది సంతాన నష్టము కలిగినవార లగుదురు. కొంద ఱతికష్టముగా జీవనములు చేయుచుందురు.ఆటలయందు నేర్పరులైయుందురు.

కవులైన వా రితరులను ద్వేషించు చుందురు. తనకన్న సమర్థు లెందును లేరని బలుకుచు హాస్యాస్పదు లగుచుందురు. బూతులు మాటాడుట వీరికి సరదా. వీరిలో బత్రికాసం పాదకులు, ఇనుము వర్తకులు, మోటారులు, ఇంజనులు చేయువారలు ముద్రాపకులును నుందురు.

8 సం॥ము 26 సం॥ము వీరికి మంచిగాని చెడుగాని జఱుగును. 34 సం॥ము నుండి మార్పు కలుగును. 35 సం॥లో అధికారయోగము. 44 సం॥లో ప్రపంచ పరిస్థితులలో నను కూలము. 62 సం॥ము లాయుర్దాయ ముండును. వీరిలో జాల

మంది (sports) ఆటలలో నేర్పరులై యుందురు. శని యోగించును. జన్మలగ్నములో శని శుభుడు.

సాయంతనము జననము కలిగినవారు వైద్యు లయ్యె దరు. అన్యమతావలంబులు. ధన సంపాదన ముండును. బహు సంతాన వంతులు. శాంత స్వభావులు. పరుల గొప్పదనమును చూచి సహించ లేరు.ఉదయమున జన్మించువారు సౌందర్య వంతులును, అన్ని విషయము లందును కీర్తి సంపాదించువారు నగుదురు. సంగీత, సాహిత్యములయం దభిమాన ముండును.

## 18

వీరు గణితశాస్త్రమునందు ప్రవేశము కలవారలై మేధావంతులై నూతన పద్ధతులమీద గణితములను గాని, గణిత గ్రంథములు వ్రాయుటగాని చేయుదురు. ఇనుప సామానులు, ఇనుప వస్తువులు చేయుట, బాగుచేయుట, ఇనుప వ్యాపారము చేయుటయు వీరలు చేయుదురు. అందు లాభములు చేకూర గలవు. వీరల కాకస్మిక ప్రమాదములు, కార్యములు వెనువెంటనే సానుకూలత చెందక పోవుట తరుచుగా గలుగు చుండును. కోప మెక్కువగా నుండును. పెద్దవారినిగూడ లక్ష్యము చేయక నొక్కొక్క సమయములో దూషణవాక్యము లాడుచుందురు. వీరలలో గొందఱకు కుష్ఠి వ్యాధు లుండును. అందుచేబాధ లొందుచుందురు. స్త్రీల

విషయములలో వావి, వరుసలు లేకుండ సంచరించువా రగు దురు. కాని వీరి హృదయము మాత్రము మంచిది. దయాంతః కరణు లగుదురు. స్థానిక సంస్థలు మొదలగు వానిలో నుద్యో గములు చేయువా రగుదురు. వీరిలో భూస్వాము లుందురు. సద్గృహము, సత్సంతానము,సత్కుటుంబము కలిగి యుందురు. మఱియు వీరలలో గొందఱకు క్షయవ్యాధు లుండకలవు. అల్పాయుర్దాయము కలవార లగుదురు. 21, 22 సం॥ములలో గొందఱకు మారక ముండును. విద్యావిఘ్నములు మొదలగు నవి వీరికి తరుచుగా నుండును. వాహన విషయములలో వీరతి జాగరూకులై యుండవలెను. రాచకురుపు గాని, అండవ్యాధి గాని (Hernia) వుండి శస్త్రచ్ఛేదము చేయించుకొన వలసిన వారగుదురు. వీరు వర్తక మొనరించిన లాభము చేకూరును. మఱియు రసౌషధములు మొదలగువాని వ్యాపారముతో గొందఱు జీవించెదరు. 15 సం॥ము 24 సం॥ము వీరలకు మంచివి. 27 సం॥ము ఉన్నతాధికారము కాని, ఉన్నతో ద్యోగము కాని సంభవింప కలదు. లాటరీ వలన వీరికి ధన లాభము కలుగ వచ్చును.

వీరిలో రసాయన శాస్త్రజ్ఞు లుందురు. మఱియు వృక్ష శాస్త్రము, తోట, దొడ్లు మొదలగునవి పెంపొందించుటలో నేర్పరులై యుందురు. అతి అజాగ్రత. ఎంతవారిని లెక్క

చేయకపోవుట వీరల కుగ్గుబాలతో బుట్టునుగాని, పలుకుబడి గలవారలై, తన కార్యములయెడ నశ్రద్ధ కలిగి యున్నను, యితరుల కార్యములయెడ శ్రద్ధగలిగి వెనువెంటనే చేయుచుందురు. వీరిలో నుపాధ్యాయు లుందురు. బాలుర లేత మనస్సులకు దగునట్లు పాఠములు గఱప సమర్థు లగుదురు. తాము చదువుకొనిన విద్యయందు తమ కభిమానమగు శాస్త్రమునందు గ్రంథములు వ్రాయుదురు.

వీరియం దితరులసూయాగ్రస్తు లగుచుందురు. విరోధము లెక్కుడుగా నుండును. వారివలన ధన నష్టములు కలుగుచుండును. మాననష్టముగూర్చి వ్రాయ నవసరము లేదు. చిన్నతనములో వీరికి మాతృవర్గ నష్టము. ఇతర ఆస్తి కలియుటగాని, మఱియొకరికి దత్తత యగుట కాని జఱుగ గలదు. కామవ్యాపారములలో నేర్పరులై యుందురు. ఇతరులను నాలోచించకయే విశ్వసించువారై వారివలన చిక్కులు పడుచుందురు. వీరిలో వ్యవసాయ మొనరించు వారుందురు. ధనవంతుల మని, గర్వము గలిగి, విద్యాధనవంతులను లెక్క చేయక తూలనాడు చుందురు. కృతులను వ్రాయించుటగాని, కృతులు వ్రాయుటగాని వీరలకుండును. కుజుడు వీరలకు శుభుడు.

హాస్యరసమును నభిమానముగా గలిగియుందురు. వీరిలో వైద్యు లుందురు గాని, అందనేక చిక్కులకు లోనగు

దురు. ఇతరుల సహాయము వలన వీరు విద్యాభ్యాస మొన రించెదరు. ఇతరుల కుపకారములు చేయుటలో వీరి తరువాత నే. తనకు లేకపోయినను పరులకు సహాయములు చేయుచుందురు. సద్గుణము లన్నియు వీరియం దుండును. వీరికి జన్మలగ్నములో అంగారకుడు శుభుడు. అంగారక దశలో యోగము.

## 19

వీరు వేదాంతవిషయములందెక్కుడు భక్తి గలవారుగా నుందురు. శుభా శుభములు మిశ్రమముగా నుండును. దేశములోనమితమగు గౌరవము, కీర్తిగలిగినవారల గుదురు. రాచకీయముగా గొప్పపేరు ప్రఖ్యాతులు సంపాదించువార గుదురు. ఒక పక్షమునకు నాయకులై కార్యములు సాధించు చుందురు. వీరు చనిపోయినను వీరి కీర్తి ప్రపంచములో పాదుకొనియుండును. దేశమునకుజాతికి, మహోపకారములగు పనులు చేయుదురు. ప్రప్రథమమున స్త్రీలోలులైయుందురు. 50 సం॥ ములుదాటిన తదుపరి మహర్షులైతపోనిష్ఠాగరిష్ఠు లవుదురు. అనేకమందికాదర్శప్రాయులై యుందురు.

నూతన విధానములు, నూతన సిద్ధాంతములు, చూపించువారగుదురు. వీరుక్రియాశూరులేగాని వాక్శూరులు గారు. వేదాంతోపన్యాసము లొసంగుటయందును, వ్రాయుట యందును నేర్పరులై గ్రంథకర్తలగుదురు. పాషండులునైతము

వీరి వాక్సుధాధారలగ్రోలి, ఆస్తికులుగా మారుదురు. వీరికి స్త్రీ లనిన గాఢానురాగము. స్త్రీ జాతియందు గౌరవముకలిగి వారి పురోభివృద్ధికై పాటుపడుచుండెదరు. ఉన్నతాధికారము పొంది, పరులకనేక విధములగుసహాయములుచేయుచుందురు. వీరికి విదేశ సంచారములు, విదేశములలో పలుకుబడులు, విదేశవస్తు వ్యాపారము, కలిగియుందురు.

స్వదేశముకన్న, విదేశములో వీరికెక్కుడు గౌరవము కలిగియుందురు. కొందఱకు విదేశములలోనే ఉద్యోగము లుండును. వీరన్ని శాఖలయందును నుద్యోగములుచేయుదురు. ఈ సంఖ్య కలిగిన వారూరక కాలక్షేపముచేయరు. ఒక సంస్థకధిపతులుగా నుందురు. మంత్రి, దివాను యుద్యోగములు కొందఱ కుండును. వీరు పూర్ణాయుర్దాయవంతు లవుదురు. 40 సం॥లో విపరీతమగు మార్పు కలుగును. వీరలకు రవి, రాహువులు యోగించెదరు. చంద్రదశ వచ్చిన సముద్ర యానము లుండును. వీరికి రవి దశ యోగించును. జన్మ లగ్నములో రవి శుభుడు.

# 20

వీరెప్పటికప్పుడు నూతనోద్దేశ్యములు, నూతనాభిలాషలు, కలిగి, నూతనమార్గములు నెమకుటయందు నేర్పరులై యుం దురు. కాని వానియందుమాత్రము స్వల్పజయము మాత్రమే

బడయకల్గుదురు. (ఆకాశ సౌధముల నిర్మించుట యందతి నిపుణులు)

వీరలకు భాషా విషయములలో నభిరుచి యుండగలదు. నూతన విధానములతో నూతనగ్రంధములు వ్రాయవలెనని ప్రతినిమేషము యోచించుచుందురు. దేశచరిత్ర, పరాక్రమ శాలురగు వీరులచరిత్రలు చదువుట, వ్రాయుట యందాసక్తి కలిగిన వారగుదురు. వీరికి విద్యార్థిదశ మంచిది. కొందఱితర సహాయమువలన కష్టపడి చదువుకొని, గొప్పవారు కాగలరు. మాతృ సంబంధమగు ఆస్తి కొందఱకు గలియును. కొందఱకు బాల్యములో పితృ మాతృ వియోగములలో నేదియో యొకటి జరుగును. 22, 23, సం॥ లు వీరికంతగా మంచివిగావు. 18, 27 సం॥ములు వీరలకుమంచిది. అధికారము చేకూరును. 45 సం॥ ములో నొక ప్రమాదముండవచ్చును.

వీరిలో గొందఱు ప్రకృతి వైద్యములోను, హోమియో వైద్యములోను గొప్పకీర్తిని సంపాదించెదరు. వ్యవసాయము వలనను, వ్యవసాయ శాఖయందును, నుద్యోగములు చేయు వారగుదురు. మఱియు న్యాయశాస్త్రమున ప్రవేశముగల వారలై, (న్యాయవాదులై కొందఱు,) ఇతరులకు న్యాయ విషయమై సలహాల నీయువారును నగుదురు. వీరలకు పితృ సంబంధమగు ఆస్తి యుండక పోయినను, స్వప్రయోజకత్వము

వలన, ధనవంతులు కాగలరు. పలుకుబడి సంపాదించు వారగుదురు. మాతా పితరుల యెడభక్తి, పత్నీప్రణయము పుత్రీలాలస, సోదరానురాగము కల్గియుందురు. అపుడపుడు స్వల్పవిషయములలో గూడ వీరల కనుమానములు, మానసిక విచారములు, పట్టుదలలు నుండకలవు.

వీరలకు చంద్రుడు పూర్తిగా యోగించును. చంద్ర దశలో, రాజయోగము, లేక అధికారాది యోగములు నుండును. వీరిలోననేకులు పుస్తక వ్యాపారము లొనరించు వారుందురు. అందు విశేషముగా నష్టము కూడ ననుభ వించెదరు. కాని తుదకు ధనవంతులు కాగలరు. వీరి హృదయ మతి గంభీరమైనది.

## 21

వీరికి వ్యక్తిత్వము, అధికారము, పలుకుబడి మొదలగు సల్లక్షణములుండును. ప్రతివిషయమునందును వీరికి ప్రవేశ ముండును. వాద ప్రతివాదములయందు ఎదిరివానినిలొంగ దీయుటలో కౌశల్యముకలవారలైయుందురు. వితండవాదము లకును సామర్థ్యము కలిగియుందురు. ప్రతిభాషయందును ప్రవేశము కలవారలగుదురు. గీర్వాణభాషలో, వ్యాకర్ణము నందు ప్రజ్ఞకలిగిన వారలైయుందురు. 12 వ సం॥ మునుండి

21 సం॥ లోపుననే కొందఱకు విద్యావ్యాసంగము పూర్తి కాగలదు. 23 సం॥ ము, 28 సం॥ ము వీరికంతమంచిదికాదు. (23 సం॥ ములో ఆకస్మిక ప్రమాదములు 28 సం॥ లో కష్టములు). వీరు ముద్రాధికారము కలిగిన యుద్యోగులుగా నుందురు ప్రాయశః కవులు, గాయకులు కావచ్చును. విమర్శకులుగా నెక్కువ కీర్తినిసంపాదించెదరు స్త్రీలకు స్వాధీనులుగా నుందురు.

వీరిలో నెక్కువమంది హూణభాషయందభినివేశము కల వారలై యుందురు. విదేశములకేగి విద్యావ్యాసంగ మొనరించెదరు. ధనవంతుల యిండ్లపుట్టుదురు. 18 సం॥ లో విద్యా విఘ్నములుండును, అమితమగు ధనవ్యయమునుండును. 30 సం॥ ములు వచ్చిన తదుపరి, కొందఱకు పితృసంబంధమగు నాస్తి యంతయు బోగలదు. ఆ స్తివిషయమున జాగరూకులై యుండుటమంచిది. కాని వీరు సత్కార్యములకు, పండితులకు, గవులకు, ధనమిచ్చెదరు. వీరిది దాక్షిణ్యహృదయము. పరుల కష్టములు చూచి సహించలేరు.

లాటరీలలో గొందఱకు ధనలాభము కలుగగలదు. అది 37 సం॥ ము దాటిన తదుపరి జఱుగును. ధనమునకై అనేకకష్టములకు లోనగుచుందురు. వీరిలో ఆటలలో నేర్పరులనేకులుందురు. ఇతరులచే నాకర్షింపబడుదురు. మఱియు,

పోలీసు శాఖయందును, యితర శాఖలయందును పెద్ద యుద్యో గములుచేయువారగుదురు. పక్షవాతముచే గొందఱి కంగ వైకల్యము జఱుగును. ఇది 43 సం॥ములో నుండవచ్చును.

వీరలకు గురుడుచ్చయందుగాని, స్వక్షేత్రమందుగాని యుండి యోగించును. చంద్రదశలో యోగమిచ్చును. అక స్మాద్ధనలాభము చేకూరగలదు.

# 22

వీరిది విషాదపూరిత జననమును, జీవితమును నగును. ప్రతి విషయము సాధించుటకు తీవ్రమగు యత్నము లొన రించు చుందురు. కాని సఫలమనోరథులు కాజాలరు. నిరాశచే తాను చేపట్టిన కార్యమును వదలిపెట్టు చుందురు గాని, అప్రయత్నముగా నొక్కొ-క్క- సమయమున అధికార, ధన లాభములు చేకూర గలవు. ప్రతి విషయము నందును సందేహము, అపనమ్మకము, సహవాసముచే కొందఱకు దురభ్యాసము లుండును. వీరిలో పేకాటలాడువా రుందురు. అందు ధనలాభము కలుగును. వీరలకు శత్రు, రోగ, ఋణ బాధ లుండ కలవు. శత్రువు లేవిధముననైన వీరలను సాధిం చుటకు యత్నించు చుందురు. ప్రభుత్వోద్యోగము లుండును. కాని, ఉన్నతాధికారులు వీరియం దాగ్రహోయత్తచిత్తులై యుండి, వృద్ధికి వచ్చు నవకాశములను నాశన మొనరించు

చుందురు. తిరుగుబాటులు, తగవులాటలు అనిన వీరిలో గొం దఱకు సరదాగా నుండును. 13, 22, 40 సం॥ములలో వీరికి మంచి, చెడు రెండును నుండును. ఈ సంఖ్య కలిగిన వారలు, మందుల వ్యాపారము, వ్యవసాయము చేసిన అనుకూలించును. స్థూలశారీరము గలిగి కొంద రుందురు. ఉష్ణవాత శారీరు లగుదురు.

వీరలు ధనవంతుల యిండ్లయందు జన్మించెదరు. పది యారు సంవత్సరముల వఱకు హూణవిద్యా వ్యాసంగ ముండును. ఈ వయస్సులోనే కొందఱు వ్యభిచారు లగుదురు. వావి వరుసలులేక సంచరించెదరు.వీరలకు గళత్ర మూలముగా గాని యొక స్త్రీ మూలముగా గాని కొంత ఆస్తి సంక్ర మించును. భూస్వాము లగుదురు. 20 సం॥ములు దాటినప్పటి నుండియు కొందఱ కనారోగ్యము ప్రారంభమై 30 సం॥ములు వచ్చు వరకును రోగశరీరులుగా నుందురు. స్థానిక సంస్థలలో నుద్యోగములు చేయువా రగుదురు. దైవభక్తి వీరికి సామా న్యముగా నుండును.ఆచార మంతగా బాటించరు."ఆడిటింగు" డిపార్టుమెంటుకు పనికివచ్చెదరు. అందు పెద్దపరీక్షలలో కృతార్థు లగుదురు.ఉద్యోగములు వెంటనే లభించక అవస్థలు పడుచుందురు. కొందఱకు మాతృసుఖ ముండదు. 33, 37, 42 సం॥ ములు వీరికి మంచివి. వైద్యవృత్తి వీరల కనుకూ

లించును. మందులు తయారొనరించి వాటివలన కొందఱు జీవించెదరు. వీరలకు రవి, రాహువులు యోగకారకులు. రాహుదశ బాగుగా యోగించును. వీరిలో గొందఱకు నిక్షేపములు దొరుక గలవు.

# 23

వీరలు వ్యాపారము, కృషి, వాణిజ్యములయందభిలాష, జ్యోతిషమునందు ప్రవేశము, పండితాదరణ, దయాంతఃకరణ కలిగి యుందురు. వీరలు క్రియాశూరులు గాక వాక్శూరులగుదరు. ప్రతికార్యము చేయవలయు నని మొట్టమొదట ప్రారంభించి, పిమ్మట మానివేయుచుందురు. ఇతరుల పనులు చేయవలయు నని యువ్విళ్ళూరు చుందురు. తన పనులయందంత శ్రద్ధగా నుండరు. ఇతరులవలన నొక మాటకూడ పడలేరు. కోపము ముక్కుమీద నుండును. ఎవరైన వీరిని కష్టపెట్టిన కేకలు వేయుట, తగవులాడుట చేయుదురు. అదియు దీర్ఘకాల ముండక వెంటనే పోవును. వీరి హృదయముమంచిది.

వీరిలో గొందఱు "అతి వినయం ధూర్తలక్షణ" మ్మను రీతి పైకి వినయముగా గన్పట్టి పరుల కపకారము లొనరించు స్వభావము గలవారలైకూడ నుందురు. వీరలు ధాన్యవ్యాపారములు, ఇనుపవస్తువుల వ్యాపారము చేసిన అనుకూలించును.

జన్మించుట పేదయింటియం దైనను మధ్యకాలములో ధన వంతు లగుదురు. సంతానవంతులై యుందురు. కాని పుత్ర సంతాన విచారము మాత్ర ముండకలదు.

వీరెప్పుడూ యితరుల సహాయమభిలషించు చుందురు. ధైర్యము చాల తక్కువగా నుండును. శునకములు, సర్పములు అనిన వీరికి అమితమగు భయము. వ్యాపార మొనరించువారి వద్దగాని, వర్తకులవద్ద గాని, భీమాకంపెనీ లలోగాని యుద్యోగములు చేయగలరు. దైవభక్తి యెక్కుడుగా నుండి, తీర్థయాత్ర లొనరించుట, పుణ్యప్రదేశముల కేగుట చేయుదురు. పుస్తకాలయములు స్థాపించుట, గ్రంథములు సేకరించుట అనిన కుతూహలులై యుందురు.

20 సంఖ్య కలవారలకు వీరలకు బద్ధవైరము. వారితో వ్యాపారములుగాని, సంబంధ బాంధవ్యములుగాని వుండిన అభిప్రాయభేదము లుండగలవు. ఎంతమాత్రము అనుకూలించదు. ముద్రాక్షరశాలల వలన కొందఱు జీవింతురు.వీరలకు బుధుడు యోగించును.బుధాదిత్య యోగముగాని,నీచభంగరాజ యోగము గాని వీరికుండును. రాజకీయముగా యోగించును.

## 24

ఈ సంఖ్య కలిగిన వారదృష్టవంతులు. భాగ్యవంతుల యిండ్లయందు జన్మించెదరు. వీరుపుట్టినపుడు తల్లి దండ్రులు

భాగ్యవంతులు కాకపోయినను, వీరుకల్గిన అనంతరము ధన వంతులై అన్ని విధములగు సుఖములు ననుభ వించెదరు. ఈసంఖ్యగలవారల కారవమాసములోపలనే మంచిఫలితమో, చెడుఫలితమో జఱుగ గేలదు. ఆరవ సంవత్సరమునుండి పదునైదవ సం॥ ము వఱకు విద్యా విషయములలోను, వివాహాది శుభకార్యములలోను అనుకూలించును. కవిత్వము, గానము; జ్యోతిషము, శిల్పములయందు వీరి కభిరుచి యుండును. సౌందర్యో పాసకులగుదురు. వీరు లేనిదివున్నటుల, ఉన్నది లేనటుల, చెప్పుటలోను, వ్రాయుటలోను సమర్థులు, ఈ సంఖ్య గల కొందఱు అన్ని విషయముల యందును సమర్థులై యుండి. మహామహులగు భాషావేత్తలు, పండితులను కూడ పరాభవించు చుందురు. అయ్యది వారికి చదువుట వలనను, కృషిచేయుట వలనను సంభవించినదికాదు. కేవలము వారిది శృతపాండిత్యమే వీరిలో,సాముద్రిక వేత్తలు, న్యాయవాదులు, రామకృష్ణ, వివేకానందాది మహాయోగులు వలెనైన వార లనేకులుండిరి. కొందఱు స్త్రీ ఉపాసనా పరులై మంత్ర శాస్త్ర ప్రవీణు లగుదురు.

వీరిలో గొందఱకు భార్యా వ్యామోహాము తక్కువ కాని పరస్త్రీల యందభిలాషగలవారలై,వారి యనుగ్రహాము సంపాదించుటకై అనేక పాట్లు పడుచుండెదరు. వితంతు వివాహాములు, స్త్రీ జాతి కుపకారములగు కార్యములు,

చేయుచు, తినరాని తావుల బువ్వతినుచు సంచరించు చుందురు. సాధారణముగ వీరు సౌందర్య వంతులు కూడ నగుదురు. తెల్లటి వస్త్రములు ధరించుట వీరికి కుతూహలము.

ఎలక్ట్రికల్ యింజనీయర్లుగాను, న్యాయవాదులుగాను వీరుందురు. న్యాయ వాదులుగా కొందరుండి పిమ్మట, మునసబు, జడ్జి మొదలగు ఉద్యోగము లొనరించెదరు. పత్రికా సంపాదకులుగా గొందరు ఖ్యాతి గాంచెదరు. హరికధలు చెప్పుటలో సామర్థ్యము కలిగి యుందురు.

వీరిలో హోమియో వైద్యము నందసమానముగు ప్రజ్ఞను బడసిన వారుండిరి. హోమియో కాక యితర వైద్య వృత్తులలోకూడ వన్నెగాంచెదరు. వీరికి శుక్రుడు శుభుడు. జన్మ లగ్నములలో శుక్రుడు యోగ కారకుడు. శుక్రదశ వచ్చిన బాగుగా యోగించును.

# 25

వీరలు వేదశాస్త్రములయందాసక్తి, యజ్ఞ యాగాది క్రతువులయభిలాష, పరలోకములకువలయు కర్మలొనరించుట, యేకాంతజీవనము, భగవత్కార్యములు చేయుటయందిష్టము కలిగి యుందురు. మఱియు ధర్మకార్యములకు, యితరులకుప కారమొనరించుటకు బోయి తాము నష్టపడుటలు, వెనుక

ముందులాలోచింపక సర్వస్వము నాశనమొనరించుటలు మొదలైన లక్షములు, కలవారుగానుందురు.

వీరికారోగ్యమేమియు సరిగానుండదు. ఉష్ణశారీరుత్తె మేహజాడ్యములవలన బాధలను పొందువారగుదురు.

వీరిలో గొందఱుశక్తి పూజలచేయుదురు. ఉపాసనా బలిమి యుండును. అద్దానివలన కొంత ధనార్జనముండును. యోగ్యవతియగు కళత్రము, సత్సంతానముఉండును.

హూణవిద్య, మరియితరవిద్యలలోగూడ వీరికి పాండిత్యముండును. అన్యభాషలలో గవిత్వము చెప్పువారగుదురు. ఒక్కొక్కప్పుడు వీరావేశహృదయులై అయుక్తముగాకూడ సంచరించెదరు. వీరినిగూర్చి పరులనేక విధములుగా జెప్పుకొనుచుందురు.

లాటరీలలో కొంతవఱకు వీరికనుకూలము. దానివలన స్వల్పమగు భాగ్యవంతులగుదురు. "క్రాసువర్డు పజిలుల"లో ధనము చేకూరును. ఇది చాలకాలము పరిశ్రమచేసిన మీాద లభియింపకలదు. 25 సం॥ ములు దాటినప్పటినుండియు వీరికి యోగమారంభించును. 34 సం॥ ములో మార్పువుండును. అధికారముగాని, ఉద్యోగాభివృద్ధిగాని వుండగలదు. అప్పుడప్పుడు సంసారభారమువహించ లేననియు, ఆత్మహత్య చేసు

కొందునవియు, బెదరించుచుందురు. కొంచెము కష్టముకలిగినను ఆత్మహత్యమీాదకు మనస్సు పోవును.

వీరికి 20, 23, 32, 50, సం॥ములు అంత మంచివికావు. 10, 28, 37, సం॥ ములు మంచివి.

కొందఱు తాబట్టిన కుందేటికి మూడే కాళ్లను రీతి తనపంతము నెగ్గవలయునని తగవులాడుచుండెదరు. భాషా జ్ఞానము విశేషముగా నుండును. తెలివితేటలుగలవారగుదురు. ఉపాధ్యాయవృత్తిలో రాణించెదరు.

వీరిలో " పర్వర్టెడ్ జీనియసు " లుందురు. 51 సం॥ మున అకస్మాద్ధన లాభము. కొందఱు వ్యభిచారు లవుదురు. వీరలకు చంద్రకేతువులు శుభులు. యోగించెదరు. కేతువు యెక్కుడుగా యోగించును. కొందఱకు శనిదశ బాగుగా యోగించును.

# 26

వీరు ధైర్యము కలవారు, బలశాలురును నై,కసరత్తులు, కుస్తీలు, సాహసకృత్యము లొనరించుటయందు నేర్పరులై యుందురు. ఇనుము మొదలగు లోహములతో పనులు చేయుచుందురు.

విద్యార్థి దశలో శ్రద్ధగా విద్యాభ్యాసంగ మొనరించక అల్లరి చిల్లరపను లొనరించుచు కొంతవయస్సు కడచిన పిమ్మట శ్రద్ధగా విద్యాభ్యాసంగ మొనరించి, విద్యావంతులై అధికారము కలిగినవార లగుదురు. ఏదియో యొక పక్షము నకు నాయకులై యుండి, కార్యములు సాధించు చుందురు. సాధారణముగా 17 సం॥ములో జీవితములో మార్పుకలుగును. అప్పటినుండియు 22 సం॥ము వఱకు నొకరీతిగా నుండి 24 సం॥లో సరిగా నుండి 26 సం॥లో యోగము నీయును. కొంద ఱకు 26 సం॥లో ఆస్తియంతయు నాశన మగును. దుర భ్యాసముల వలన శరీరము పాడవును.

ఆంగ్ల శాస్త్రజ్ఞు లీసంఖ్య కలవారలకు తెలివితేట లధిక ముగా నుండవని వ్రాసిరి కాని నాఅనుభవములో వారు వ్రాసి నట్లుల కొందఱియెడ కన్పట్టుచున్నది. కాని పెక్కు-రు విద్యా వంతులై, మహనీయులై, ముద్రాధికార యోగము కలిగిన మహాపురుషు లనేకు లుండిరి వారంతగా గొన్ని విషయము లలో రాణించకపోవచ్చును గాని, తెలివితేటలకు లోటులేదని నా అభిప్రాయము. వైద్యులు, యింజనీయర్లు, రిపేయర్లు ఇనుప వస్తువులు చేయువారును అగుదురు.

అపుడపుడు తిరుగుబాటులకు దారులు జూపించుచుందురు. ఒక తెగను లేవదీసి, అద్దానికి నాయకులుగా నుండి, చిన్న

చిన్న యుద్ధములు చేయుచుందురు. ఆహార నియమము సున్న. కొన్ని దినము లుపవసించుటకు వెనుదీయరు. ఆదర్శపురుషు లము కావలయు నని కోరికలు కలిగి అందుకు యత్నములు సేయుచుందురు. కాని ప్రయోజనము శూన్యము. ఉత్తరాయుర్దాయములో కుటుంబపరిస్థితులు బాగుండవు.

సాధారణముగ బాల్యముననే దురభ్యాసము లకు లోనై 24 సం॥ముల లోపలనే పితృభాగ్యము నంతయు వ్యయ మొనరింతురు. అశ్వములు మొదలగు వాహన సుఖ ములు కలిగినవా రగుదురు. వానివలన నష్టములు, కష్టములును ఉండును. కొందఱు వ్యభిచారులై నీచస్త్రీసంపర్కములుకలిగి యోగ్యవతి యగు కళత్రమును విడనాడి సంచరించుచుందురు.

ఇనుపవస్తువులు తయారుచేయుట, అవి బాగుచేయుట వ్యాపారము చేయుట అనిన వీరికెక్కువ కుతూహలముగా నుండును. బంధువులు వీరిని గౌరవించ వలసినదే కాని వీరికి బంధుప్రేమ అంతగా నుండదు. కొందఱు సినీమా వ్యాపారములు చేయుదురు. కొందఱు నటకులుగా గాని, డైరెక్టరులుగా గాని పేరు సంపాదించెదరు. హరికథలు చెప్పుటలో నేర్పరు లుందురు.

రైల్వే శాఖలో నెక్కుడుగా నుద్యోగము లుండును. వీరిలో కవులు, పండితులు నుందురు గాని సాహితిశయము

కలిగి, తనకన్న నెక్కువవారు లేరని బలుకుచుందురు. వీరికి శని యోగించును. జన్మలగ్నములలో శని బాగుండును. పగలు పన్నెండు గంటలు దాటిన తదుపరి జనియించిన వారు అర్భకులై యుందురు. గీర్వాణాంధ్రములలో ప్రవేశముండి పేరుగాంచిన కవు లగుదురు. వీరివద్ద అన్నియు సద్గుణము లుండ గలవు. పరుల ఆస్తిని అనుభవించువా రగుదురు. రాత్రి జననమైన 27 వ తేదీ ఫలితములు.

# 27

ఈ సంఖ్య కలవారలు మేధావులగుదురు. ఎంతటి చిక్కు లెక్కలైనను నిమిషములో తేల్చి వైతురు. గణిత ములో వీరిదిఅందె వేసినచేయి. జ్యోతిషము, అందుముఖ్యముగా సిద్ధాంత భాగములో బాండిత్యము కలవారగుదురు. సర్వకాల సర్వావస్థల యందును, వీ రేదియో కృషిచేయుచుందురు. వీరికి సాధారణముగా, భూములు, దొడ్లు, గృహములు లుండును. భోగవంతులై డంబము కలిగిన వారగుదురు. వ్యావ సాయమొనరించి లాభము తీయుదురు. భీమా వ్యాపారములు చేయుటయందు నేర్పరులై యుందురు. అన్ని శాఖల యందును నుద్యోగములు చేయుదురు. భౌతిక రసాయనిక, శాస్త్ర వేత్తలై, నూతన యంత్రములను సృష్టి యొనరింతురు బుద్ధి కుశలత వీరి కధికము.

కొందఱకు నేత్రవ్యాధి, కుఱుపుల వలనగాని, గాయముల వలనగాని బాధలుండకలవు. బాల్యములోనే కొందఱు రణములు, గాయములచే బాధనొంది శస్త్రము చేయుంచు కొందురు. బుడ్డ కొందఱకుండును. 9 సం॥ ము నుండియు, 18 సం॥ ము వఱకు మంచిది. 20 సం॥ ము శుభాశుభములు, విద్యా విఘ్నములు, సంసార బాధలు నుండును. 27 సం॥ ము అనుకూలము.

36 సం॥ ము మార్పు, ప్రపంచ పరిస్థితులలో నను కూలము. ఇతరుల వలన తన కార్యములు నెరవేరును. 45 సం॥ ములో శరీర రుగ్మతలు. సాధారణముగ వీరుపూర్ణా యుర్దాయము కలవారు.

వీరిలో జాలమంది గొప్పపదవులలో నుందురు. వీరి కొకశాఖ (Depart ment) యని నిర్ధాణ మొనరించుటకు వీలులేదు. బిక్షాధికారినుండి లక్షాధికారి వరకు, సేవకుని మొదలుప్రభువువరకు నీసంఖ్యలోనుందురు. ఇతరులవలన, అప కారములు గాని ప్రమాదములుగాని కలుగుచుండ గలవు. ఇంజనీర్లుగను డాక్టరులుగను వీరు బాగుగా పనికివత్తురు.

కొందఱ కున్మాదము, పిచ్చి, సంభవించును. ఇది 50 సం॥ ము దాటిన తదుపరి.

9, 18 తేదీల ఫలితములు వీరి కనుకూలించును. వీరల కంగారకుడు జన్మ లగ్నములలో శుభుడు. కొందఱకు రవికూడ యోగించును.

## 28

ఈ సంఖ్య కలిగినవారు విద్యావంతులు. కాని అదృష్టము వీరికి దూరముగా నుండును. తలవనితలంపుగా నపాయములు, నమ్మదగని స్నేహితులచే బాధలు కలుగగలవు. వీరివద్ద ధన మున్నంతకాలముగాని వీరితో నవసరమున్నంత కాలముగాని స్నేహముచేసి, కొందఱు వీరిని అమితముగా బాధించెదరు. దావాలు యితరులమీద వేయుట, వీరిమీద యితరులు వేయుట, న్యాయ శాస్త్రమువలన కష్టములు నష్టములు, దాయాది కలహములు నుండును. గృహసౌఖ్యము తక్కువగా నుండి యితరులమీద నాధారపడి యుందురు. కోర్టు లకుబోవుట వీరికమితమగు కుతూహలముగా నుండును. సాక్ష్యములు చెప్పుట(సత్యములుగాని,అసత్యముగాని)దానివలన ధనార్జనము, కొంతపలుకుబడివుండకలదు. వీరిలోనధికార విద్యా ధనవంతులెక్కువగలరు. దుర్మార్గులు, దొంగలుకూడ గలరు. వీరి చిత్తవృత్తియెఱుగరానిది. తమకుదోచినది చేయుట యేగాని, పరులు చెప్పువాక్యములు పాటించెడివారు కారు. అదిసన్మార్గమో, దుర్మార్గమో వారే తేల్చవలయును.

వీరిలో సాయంతనసమయమున బుట్టినవారు దేశమునకు మానవులకు మహోపకారములు చేయువారగుదురు. వీరి జీవితకాలములో ప్రపంచము వీరి తెలివితేటలను, వ్రాతలను గుర్తించకపోయినను, కీర్తిశేషులైనపిమ్మట వీరి గొప్పతనమును ప్రశంసించును. వీరు వ్రాసినవ్రాతలు వెల్లడికాక మాటు మణగియుండును. వాక్చాతుర్యము వారికుంటుంది. ఆకారణముచే వీరిని చాల మంది ద్వేషించుచుందురు.

మఱియు హితులవలన, నమ్మదగని బంధుగులవలన ఆస్తిపోగొట్టుకొనిన వారనేకులు కలరు. రాచకీయవేత్తలై అతి తెలివితేటలు కలిగినవారు నుందురు. యోగ్యురాలగు భార్యయుండును. ఆమెను వేధించుచుందురు. శస్త్రచ్ఛేదములు తరుచుగా వీరికి కలుగుచుండును. వ్యభిచారులుగా నుండుటవలన శరీరము రోగభూయిష్టముగానుండును. 25 సం॥ లోనొక విధమగుమార్పు. 37 సం॥ మువఱకు నటులనేవుండును. 41 సం॥ లోయోగించును. కాని శస్త్రచ్ఛేదములు మొదలగుదోషములుండకలవు. 28 నుండి 30 సం॥ ములవఱకు, నుద్యోగములలోగాని, వ్యాపారములవలనగాని, నష్టములు ముందు జరిగి, పిదప లాభములు కలుగగలవు. రవి, రాహు దశలు యోగించును, వీరికున్న పలుకుబడి ఎవరికినియుండదు. ఇంజనీరింగు శాఖనిలోకి పనికివత్తురు. గొప్పమేధావులగుదురు.

కంట్రాక్టులొనరించిన ధనలాభము కలుగును. అమితములగు భోగములనుభవించు వారగుదురు. అన్ని విద్యలయందును, ప్రవేశముండును. వాహన సుఖములుండును.

# 29

వీరితరుల సహాయము వలన బాల్యములో విద్యా వ్యాసంగ మొనరించెదరు. విద్యా సంపాదనమునకై పలు కష్టములు పడి, విద్యనార్జించి, మహాకవులై శతాధిక గ్రంథ ములు వ్రాసి అసమానమగు కీర్తిని ఆర్జించెదరు. వీరలకు పితృసంబంధ మగు ఆస్తి తక్కువ. అదియు కొంతకాలమునకు నష్టము కాగలదు. వ్యవసాయము చేయుట వీరికి కుతూ హలము. సోదరాను రాగము, పుత్రలాలన, పత్నీ ప్రణయము, వీరికి వెన్నతో బెట్టినది. ఒకొక్క సమయములో ధనమునకై వక్రమార్గముల బట్టెదరు. అక్రమముగా సంచరింతురు. ఇతరులచే ద్వేషింపబడు చుందురు. వీరలకు అసత్యము బలు కుట నల్లేరుపై బండి. 18 సం॥ము లోపలనే సామాన్యముగ పితృసంబంధ మగు ఆస్తి నష్టమగును. పిమ్మట వీరార్జించు కొందురు. వీరి యాలోచనలు న్యాయసమ్మతముగా నుండును. ఇతరులకు సలహా లొసంగుటలు, తన్మూలమున ధనార్జనము వుండును. ఎక్కువగా న్యాయవాదులు, వైద్యులు, వ్యాపార స్తులు వీరిలో నుందురు. కళత్రసుఖము, కుటుంబసుఖము

మెక్కువ. వీరరు అధికారవంతు లగుదురు. వీరిలో నుపాధ్యాయు లుందురు గాని, అందులో కీర్తి వంతులు కాజాలరు. వాక్కు సరిగా నుండదు. వ్యాఖ్యానమునందు సాధారణముగా పాపగ్రహ ముండును.

ప్రాతమూలమున గొప్పవార లగుదురు. భోగవంతు లగుదురు. 12 సం॥నుండియు 18 సం॥ లోపల విద్యాభ్యాసంగ మంతయు పూర్తి యగును. 20 సం॥లో ఆస్తినష్టము కావచ్చును. 23 సం॥ము సంపాదన కారంభము. 36 సం॥ము వఱకు అవిచ్ఛిన్నముగా సంపాదన సాగును. 40 సం॥మున జీవితములో గొంతమార్పు. అమితమగు కోపము కలవార లగుదురు. 37 సం॥న కొందఱకు గళత్రనష్ట ముండవచ్చును. వీరికి ద్వికళత్రయోగము సాధారణముగా పట్టును. లేక జాతకుని కన్న ముందు భార్యయైనను గతించును. 51 సం॥లో మాతృ వంశ వర్గమువారికి కష్టములు. స్నేహితులకు, పండితులకు, గవులకు నుపకారములు చేసెదరు. వీరలు వ్యాపారము లొనరించిన అనుకూలించును. వ్యవసాయము వలన లాభించును. వస్తువులు కొనుటలు, అమ్మకటలలో లాభము లుండకలవు. శరీరసుఖము కలిగియుందురు కాని, అపుడపుడు వెఱ్ఱివారివలె సంచరించు చుందురు. వీరిలో విమర్శకు లెక్కువగా నుందురు. వీరి నామము ప్రపంచమున చిరస్థాయిగా నుండును. ఎంతటి వారినైనను లెక్క-చేయక విమర్శించెదరు. ధైర్యసాహసములు

కలవారు.అనేకములగు బిరుదులు సంపాదించెదరు.ముద్రాక్షర శాలలు (Printing press) స్థాపించుటలు, తన్మూలమున లాభ ములు, నష్టములు కలిగియుందురు. అన్య ఆస్తిని అనుభవించు వారగుదురు. పేకాటలు, స్పోర్ట్సులలో నేర్పరులై యుందురు. వీరికి బంధుప్రేమ అపారము. ధనమునకై అనేక కష్టములు పడుచుందురు. కాని ధార్మికు లగుదురు. అన్నప్రదాతలు వీరిలో గలరు. ప్రపంచోపయోగములగు పను లొనరించువా రవుదురు. వీరలలో గొందఱకు శిలావిగ్రహములు స్థాపించి ప్రజలుపూజించు చుందురు. పూర్ణాయుర్దాయము కలవారు. వీరిజన్మ లగ్నములలో చంద్రుడు శుభుడు. చంద్రుడు పూర్తిగా యోగించును. ఆరామ, గృహ, క్షేత్రములు కలిగినవా రగుదురు.

# 30

వీరు విద్యా, ధనవంతులగుదురు. సాధారణముగ భాగ్యవంతుల యిండ్ల యందుజన్మించెదరు. పుట్టినప్పటి నుండియు భోగముల ననుభవించు చుందురు. ఆరోగ్యము మాత్రము సరిగానుండదు.

సాధారణముగా బాల్యములో పాలవుబ్బసముగాని, వాతసంబంధమగు జాడ్యముగాని వుండగలదు. అది ఆరవ సంవత్సరమువఱకువుండి పిమ్మట పోగలదు. 12 సం॥ ముల

వఱకు సామాన్యమగు నారోగ్యము కలిగియుందురు. పిమ్మట బాగుండును. 21 సం॥ ములో యోగము. కొందఱకుద్యోగము లీవయస్సునందే యుండగలవు. వివాహములు బాల్యములో గావచ్చును. 24 సం॥లో కుటుంబ చిక్కులుండగలవు. వీరిలో జాలమంది శాస్త్రవేత్తలగుదురు. ( భౌతిక, రసాయనిక, పదార్థవిజ్ఞానశాస్త్రములు ) ఆయా శాస్త్రములందు యంత్రములు నిర్మించుదురు. గ్రంథములు వ్రాసెదరు. ఈ శాస్త్రములయందు వీరియుపన్యాసధోరణి ప్రశంసనీయము. వీరి వాక్కునకెంతటివారలైననులొంగిపోవుదురు. వీరియభ్యాసము లాదర్శప్రాయములు. ఆదరాతిశయములు వీరికి పెట్టని సొమ్ములు. కొందఱు పాశ్చాత్య సంప్రదాయములు కలిగి యుందురు. హూణవిద్యాపారంగతులై యుపాధ్యాయులై, నుపన్యాసకులగుదురు. ఇతరభాషలలోగూడ పాండిత్యము కలవారగుదురు. శారీరక, మానసిక, నైతిక బలము గలిగి యుందురు. న్యాయవాదులు, జడ్జీలు, రివిన్యూ శాఖయందధికారులునై యుందురు. సత్సంతానముకలిగిన వారగుదురుకాని 39 సం॥ ములో నష్టముండును. 45 సం॥ ములో గొప్ప యోగము. 49 సం॥ న అపకారములు, నష్టములు, దేశసంచారములు. 51 సం॥న పుత్రులవలన పోయిన ధనము సంపాదించెదరు. 53 సం॥ న వాతరోగము. తరుచుగా వీరికి సంతానవిచారములుండకలవు. వీరిలో వైద్యులుందురుగాని

ధనరాబడి యుండక నవస్థలుపడువారగుదురు. వైద్యశాస్త్రము నందు మాత్ర మధికారులుగా నుందురు.

ఇతర ఆస్తులు వీరికి సంక్రమించగలవు. దత్తతకొందఱు కుందురు. కవులుగా కీర్తిని సంపాదించుచున్నవారును గలరు. అదృష్టము వీరికి దూరము.

57 సం॥ న మార్పు. ఉష్ణవాత శరీరముకలవారు. వీరిలో వేదాంతులు, తత్వ శాస్త్రజ్ఞులునై, ప్రపంచమునంత నాకర్షించు శక్తికలిగి, భగవదంశసంభూతులని, అసమానమగు కీర్తిని గడించెదరు. ప్రపంచమునకు వీరికి సంబధముండదు. సర్వకాల సర్వావస్థలయందును, భగవద్ధ్యానము, శిష్యపర మాణువులకు తత్వబోధలొనర్చునట్టి పీఠాధిపతులుగాని, మహా షులుగాని కాగలరు. వీరికిపునర్జన్మ యుండదు. 17 సం॥మున వీరికి మార్పు కలిగి, యిల్లువాకిలి విడనాడి, పర్వతారణ్య సంచారము లొనరించి, భగవత్సాక్షాత్కార మొనరించు కొందురు. 27 సం॥ము వఱకు వీరిజాడయే దెలియదు. వీరి చరిత్రలు వీరినామములు సూర్యచంద్రులున్నంతకాలముండును

వీరిలో నా అనుభవమున ( Sports men ) ఆటలందు నేర్పుగలట్టివారు పెక్కురుగలరు. అంగ వైకల్యాదిదోషములు కూడ కలుగగలవు. పత్రికా సంపాదకులుగా నుండి పేరు సంపాదించెదరు. సినిమా ప్రపంచములో గీర్తిని సంపాదిం

చెదరు. క్రైస్తవులగానుండి, ధన, కీర్తులనుపడసెదరు. సంగీత విద్వాంసు లగుదురు. వీరలకు గురుడుచ్ఛ యందుండును. గురుదశయోగించును.

## 31

వీరి అదృష్టము కాని, వృత్తికాని నిర్ణయించుటకు శక్యము కానిది. ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో, అప్పటికా వృత్తిని వీ రవలంబించు చుందురు. భాగ్యవంతుల యిండ్ల జనన మొందుదురు. పేదయిండ్ల యందు జన్మించినను 31 సం॥లు దాటిన తదుపరి ధనవంతులు కాగలరు. ధనవంతుల యిండ్ల జన్మించి 13 సం॥లో గాని 26 సం॥మున గాని ఆస్తి కొంత నష్టమైన వారును కలరు.

వీరికి తెలివితేట లధికము. బాల్యములో విద్యావిష యమున నంతగా బాగుండదు. అల్లరిగా దిరిగెదరు. ఉపాధ్యాయు లనినను, తల్లిదండ్రు లనినను భయ మొందువారు కారు. ఆంగ్ల భాషయం దభిమానము కల్గియుందురు. పాశ్చాత్య సాంప్ర దాయము లనిన గాఢాభిమానము. మ్లేచ్ఛసహవాసములు, సంపర్కములు నుండును. దురాచారములకు గొందఱులోనగు దురు. మాతృభాష సాధారణముగ వీరికి రుచించదు.

కొందఱకు విదేశయానము లుండును. విదేశముల మూలముగా ధనలాభములు, విదేశవస్తు వ్యాపారము లుండ

గలవు. పొగాకు వర్తకములు గాని, పొగాకు వ్యాపారులవద్ద నౌకరులుగా గాని వుండి ధనవంతులు కాగలరు. కొందఱకు బహుసంతానము. కొందఱకు సంతానమే వుండదు. దత్తత చేసుకొందురు.

సాధారణముగ 22 సం॥మున నొక మార్పు కలుగ గలదు. 4 సం॥మున తల్లిదండ్రులకు గష్టము. 28 సం॥ము మంచిది. ఇతరుల వలన నుపకారములు జఱుగ గలవు. ఇతరుల ఆస్తివలన జీవించెదరు. ఇతరులవలన విద్యావ్యాసంగము. వీరలకు ప్రభుత్వ సహాయము లుండును. ప్రభుత్వాధికారులు తోడుపడెదరు.

వ్యాపారములు (ధాన్య, వస్తు) కంట్రాక్టులుచేసిన కలిసి వచ్చును. వ్యవహారజ్ఞానము కలవారలై యుండి, ఇతరులకు సలహాల నొసంగుచు ధనము సంపాదించెదరు. వీరికి శతృబాధ లెక్కువగా నుండును. వైశ్యులతో గలిసి వ్యాపారము లొనరించిన అనుకూలించును. వీరు పైసకూడ ఖర్చుచేయని స్వభావము కలవా రవుదురు. రాజకీయముగా గొప్పవా రగుదురు.

నా అనుభవములో వైద్యవృత్తి వలనను, స్త్రీధనము వలనను భాగ్యవంతులైన వారలు కలరు.

వీరికి రవి, రాహువులు యోగించెదరు. రాహుదశ పూర్తిగా యోగించును. కొందఱకు 35 సం॥ములు దాటిన

తనుపరి స్థానచలనముకలిగి అప్పటినుండియు ప్రపంచ పరిస్థితులలో పూర్తిగా అనుకూలించును. సినీమా నటకులుగా గొందఱు వృద్ధికి వచ్చెదరు.

మందుల వ్యాపార మొనరించిన అనుకూలించును. అమితమగు ఆలోచనాస్వభావము కలవారగుదురు.

★

## పేరులనుబట్టి వచ్చు ఇతర సంఖ్యల ఫలితములు.

## 32

వీరికి అదృష్టము దూరముగా నుండును.ముక్కోపము తగవులాటలుగల స్వభావము కలిగియుందురు. వర్తక, వ్యాపారుల కీసంఖ్యమంచిది. లాభ నష్టములు సమానము. వ్యవసాయముచేసిన అనుకూలము. వీరిలో గొందఱు సినిమా లోకములో కీర్తిని సంపాదించెదరు. సద్విమర్శకులగుదురు. బుధుడు పూర్తిగా యోగించును. ప్రభుత్వోద్యోగముండును.

# 33

అన్ని విషయములలోను ప్రవేశముకలవారు. వైద్య, న్యాయశాస్త్ర, కవిత్వ, జ్యోతిషములందు విశేషముగా నభిమానముకలిగియుందురు. విలాసవంతులు. స్త్రీ ఆస్తిని అనుభవించెదరు. శుక్రుడు శుభుడు.

# 34

ఆరోగ్యముమంచిదికాదు.హృదయదౌర్బల్యముండును. చిత్రకళలలో నభిమానమెక్కువ, కీర్తివంతులు. అన్నివిషయములలో పోటీలుండకలవు. అంత్యమునకు కార్యములసాధించెదరు. వీరి భవిష్యకాలము వీరే నిర్ణయించుకొనవలెను. ఎప్పుడునూ జాగరూకులైయుండుటలెస్స. రాచకీయముగా గీర్తిని సంపాదింతురు. చంద్ర, కేతువులు శుభులు. కేతుదశ బాగుగా యోగించును. 7, 25, సం॥లు అనుకూలము.

# 35

బలశాలురు, ధైర్యవంతులు. వీరి హృదయ మొకప్పుడతి కఠోరముగను, నొకప్పుడతి కోమలముగను నుండును. ఆటలలో నేర్పరులు. ప్రతిశాఖయందును నుద్యోగములుచేయుదురు. ఇనుము, మొదలగు లోహములు విక్రయించుట, వస్తువులు మరమ్మతులు చేయుటలో నభిమానమొందు. పత్రికా

సంపాదకులు. కొందఱకంగ వైకల్యాది దోషములుకలుగగలవు. వీరేదియో విధముగా సుఖమైన జీవనము చేయుదురు. శని శుభుడు.

## 36

గణిత, వైద్య, న్యాయశాస్త్రముల యందభిమానులు. గొప్ప పరీక్షలలో కృతార్థు లవుదురు. వ్యవసాయము, వర్తకములలో వీరికి కలిసివచ్చును. ముద్రాధికారము కల యుద్యోగు లగుదురు. సినీమాలనిన చెవి గోసుకొందురు. సినీమాతార లనిన (వారి చిత్రముల దగ్గఱ నుంచుకొని) మురియు చుందురు. నటులు కావలయు నని యత్నించు చుందురు. కొందఱకు సినిమా డైరెక్టు చేయునంతటి ప్రజ్ఞ యుండును. హరికథలలో గొందఱకు గీర్తికలుగును. అంగారకుడు యోగించును. 9, 18, 27 సం॥ ములు మంచివి.

## 37

వీరన్ని విషయములలోను అదృష్టవంతులు. ప్రపంచ విషయములలో ననుకూలించును. ప్రతివిషయమును సాధింతురు. అధికార, గౌరవములు కలిగినవా రగుదురు. తత్వ విచారపరులు, వేదాంతులు నగుదురు. వీరిపేరు ప్రపంచములో జిరస్థాయిగా నుండును. రవిరాహువులు శుభులు. కోఆపరేటివ్ డిపార్టు మెంటులో ఉద్యోగములు చేయుచుందురు.

# 38

వీరును 37 వ సంఖ్యవంటివారే కాని, ఆకస్మికప్రమాదములకు లోనగుచుందురు. (నీటిగండములు.) వీరికి తెలియకుండగనే యితరుల వలన కష్ట, నష్టములు సంభవించును. చరిత్రలయం దాపేక్షకలవారగుదురు. ఉదక మనిన వీరికమిత భయము. చంద్ర కేతువులు శుభులు. వీరిలో సినీమా లోకములో దిరుగువా రుందురు గాని పేరు ప్రతిష్టలుండవు.

# 39

వీరు ధీరోదాత్తులు. విద్యా, ధన, భోగవంతు లగుదురు. గొప్ప యుద్యోగములు చేసి ధన, గౌరవము లార్జించెదరు. మనోవిచారము లెక్కువ. ఇతరులను నమ్ముట వలన కొన్ని కార్యములలో నష్టములు, విచారములు కలిగినవా రగుదురు. ఇతరులకై వీరు తమ సర్వస్వము ధారవోసెదరు. గురుడు యోగించును.

# 40

వీరు పూర్వాచారముల ద్వేషించుచు, స్వకులాచారములను విడనాడుదురు. సంఘసంస్కర్తలగుదురు. దేశ సంచారము లెక్కువ. 4, 22, సంఖ్యలవారి జీవితములకు, వీరికి సరిపోవును. విద్యావంతులగుదురు. స్త్రీ మూలముగా నష్ట

ములు. కొందఱు దురభ్యాసములకు లోనగుదురు. రాహువు యోగించును. వీరిలో నొకచిత్రమున్నది. కష్టములు వచ్చుట ఆరంభించిన కొన్ని సంవత్సరములవరకు వచ్చుచుండును. సుఖములారంభించినను నంతియే. ధనవిషయములో జాగరూకులై యుండుట మేలు.

## 41

వ్యవసాయములో వీరికిలాభము. ధాన్యవ్యాపారము, కంట్రాక్టులు చేసిన గొప్పలాభము. సాధారణముగ వీరు వర్తక మొనరించువారి వద్ద నుద్యోగములు కలిగియుందురు. ఇన్‌కంటాక్సు శాఖయందుద్యోగములు చేయుదురు. రిజిస్ట్రేషను డిపార్టుమెంటులో పెద్ద యుద్యోగులగుదురు. షైపు, షార్టుహాండులలో కృషిచేసిన యోగించును. బుధుడు శుభుడు. 23, 50 సంIIలలో జాగరూకులైయుండుట మంచిది.

## 42

వీరూహాప్రపంచములో సంచరించు చుందురు. శృంగార రసమభిమానము. కవులు. శృంగారరసయుత గ్రంథములు రచియించెదరు. స్త్రీ మూలమున ఆస్తి సంక్రమించును. న్యాయవాదులుగా గొంతకాలముండి, పిమ్మట మునసబు, జడ్జి మొదలగునుద్యోగములు కొందరు చేయుదురు. స్త్రీలకొఱకు

విలాసములకొఱకు ధన వ్యయమొనరింతురు. కవులుగా గొప్ప కీర్తిని సంపాదింతురు. వీరికి లాటరీలలో ధనము సంప్రాప్త మగును. వాహనాది సుఖములు కలిగియుందురు. తలవని తలంపుగా గొప్పవారగుదురు. విద్యావిషయముల బాగుగా యోగించును. నటకావతంసు లయ్యెదరు. సంగీతవిద్యా పారంగతులు కాగలరు. శుక్రుడు శుభుడు.

# 43

వీరికి పురాణవిద్యాభిమాన మెక్కువ. వేదాంతశాస్త్ర మభిమానము. ఆత్మ హత్యలకు సంకల్పించుచుందురు. కాని జఱుగవు. సామాన్యముగా పేదవారియిండ్ల జన్మించి పరుల సాయమున గొప్పవారగుదురు.వీరికారోగ్యము మంచిదికాదు. ప్రతివిషయమునందును వీరికనుమానము మెండు. వీరిలో సిని మాచటకు లుందురు. నీచపాత్రలుగాని, దుర్మార్గము లొనరించు పాత్రలుగాని ధరించుటలో గొప్పకీర్తినిసంపాదించెదరు. ప్రభు త్వోద్యోగములుండును. కేతుదశ యోగించును.

# 44

వీరలతి పట్టుదల కలిగినవారు. విద్యా విషయములలో విఘ్నము లెక్కువ. పరుల సహాయము లుండును. పరుల ఆస్తిని అనుభవించెదరు. పరగృహ వాసము, పరదేశ నివా సము తరుచుగా నుండును. అధికారయోగము కలిగినవారలై

ప్రతి శాఖయందును నుద్యోగ మొనరించెదరు. శని యోగించును. వీరిలో నుపాధ్యాయ వృత్తిలో నెక్కుడుగా రాణించువారుందురు. కాని వీరిని విశ్వసించరాదు. వీరి హృదయము కఠోరమైనది. ధనము సంపాదించు తెలివితేట లధికము.

## 45

వీరిది కుశాగ్రబుద్ధి. ఎంతటి కష్టకార్యము నైనను నిమేషములో సాధించ గలరు. గణితశాస్త్ర ప్రవీణులు. జ్యోతిషమునందు కడుంగడు సమర్థులు. సిద్ధాంత భాగము వీరి కభిమానము. ప్రతిశాఖ యందును నుద్యోగములు చేయువారగుదురు ఇంజనీరింగు డిపార్టుమెంటులో నెక్కువ భాగముందురు. భౌతికశాస్త్ర ప్రవీణు లగుదురు. వాహనప్రమాదము లెక్కువ. వ్యవసాయము చేసిన కొందఱకు గలిసిచ్చును. భూస్వాములు చిత్రకారులు నగుదురు. సినీమా డైరెక్టరులుగా గొందరుందురు. అంగారకుడు యోగించును.

## 46

లాభనష్టములు, సుఖాసుఖములు మిశ్రమ ఫలితములు కలుగుచు వీరికి సామాన్యముగా జీవనము జరుగును. కొన్ని సంవత్సరములు సుఖముగాను, కొన్ని వత్సరములు కష్టముగాను నుండును. వీరిలో రాజకీయవేత్తలు, తత్వశాస్త్రవేత్తలు నుందురు. వీరు గతించినను వీరి పేరు ప్రపంచములో నుండును.

వీరిని దైవసమానముగా పూజించువారును నుందురు. ఆధ్యాత్మిక సంఖ్య యిది. రవి యోగించును.

## 47

వీరన్ని విషయములలో సమర్థులేగాని పిరికివారుగను, ఆరోగ్యము లేనివారుగను నుందురు. అధికారవంతు లగుదురు. ఉబ్బసము, క్షయ మొదలగు భయంకర వ్యాధులు కలిగిన వార లగుదురు. నీటిగండము లుండును. బుద్ధిమంతు లగుదురు. చంద్రుడు శుభుడు.

## 48

కుటుంబ విషయములలో దప్ప అన్నింటిలోను వీరదృష్టవంతులే. వీరిలో 48 సం॥లో గొందఱకున్మాదము, పిచ్చి మొదలగు రోగములు సంభవించ కలవు. మనో విచారము లెక్కువ. ఉన్న ఆస్తి నంతను పోగొట్టుకొని భ్రష్టు లగుదురు. విద్యావిషయములలో వీరికి పారితోషికములు లభించును. తెలివి గలవారు. 12, 26 సం॥లో యోగము. గురుడు శుభుడు. గురుదశ యోగించును.

## 49

వీరిలో గొందఱను విశ్వసించరాదు. నమ్మినవారిని నాశనమొనరించు స్వభావము గలవారు. తెలివి తేటలఖండము.

పాశ్చాత్యనాగరకతా సంప్రదాయములం దభిమానముకల్గి యుందురు. విలాసపురుషులు. వీరిలో జాలమంది ధనవంతులు, జమీందారులునుందురు. సినిమా ప్రపంచములో పేరుగాంచె దరు. స్త్రీలకు స్వాధీనులు. ఆకాశయానము లుండును. సోదరులలో దగవులాటలధికము. వారి ఆస్తులను నష్టపర చెదరు. మధ్యకాలములో ధనవంతులగుదురు. స్త్రీ యాస్తి, (దత్తత) వుండును. విద్యామూలమున జీవించెదరు. రాహుదశ యోగించును.

# 50

కృషి, వాణిజ్యములలో లాభములుకలుగును. ఇన్స్యూ రెన్సుకంపెనీలలో నుద్యోగములు, వాటితో సంబంధము కలిగి యుందురు. వ్యవసాయశాఖయందు పెద్ద యుద్యోగము లొన రించువారుకాగలరు. అచ్చుఆఫీసులు స్థాపించి, తన్మూలమున ధనవంతులుకాగలరు. గ్రంథవిక్రయమొనరించి లాభములు తీయుదురు. దానివలన ధనవంతు లగుదురు. గణితశాస్త్రాభి మాన మెక్కువ. బుధుడు యోగించును.

# 51

వీరు అదృష్టవంతులు. విద్యా, ధన, భోగవంతు లగు దురు. విలాసముగా గాలము వెళ్లబుత్తురు. చిత్రకారులు, కవులు, గాయకులు, రాచకీయవేత్తలు, శాస్త్రవేత్తలు నందఱు

నింములో నుందురు. శిల్పులు కాగలరు. కాని కీర్తి వంతులు కారు. ఎక్కువ భాగము కవులు. సత్కావ్యములు రచించెదరు. అకస్మాద్ధనలాభము. మఱియు మాతృవర్గమునుండి కాని, భార్యా మూలముగా గాని ధనము సంక్రమించును. శృంగారరస మభిమానము. కామ వ్యాపారములలో నయుక్తముగా సంచరించెదరు. వావి వరుస లుండవు. ఉత్తరాయుర్దాయములో సన్యాసు లగుదురు. వీరికి శుక్రుడు శుభుడు.

# 52

వీరిలో చాలమంది వీరు లగుదురు. విప్లవము లాచరించుట, చిన్న చిన్న యుద్ధములు చేయుట, సిపాయిలుగా నుండుటయం దభిమానము కల్గియుందురు. కోప మెక్కువ. ఎంతమాత్రపు కష్టమునకు సహించలేరు. ప్రమాదము లెక్కువ. కొంద రల్పాయుర్దాయము కలిగిన వారు. వీరిలో నెక్కువ డాక్టరులుగానుందురు. కాని ధనసంపాదనముతక్కువ. కొందఱకు 24 సం॥ముల వయస్సు వెల్లిన తదుపరి మంచిది. కేతువు యోగించును.

# 53

వీరు ప్రతివారిని సాధించుటకు యత్నించు చుందురు. ఆటలయందు నేర్పరులు. కొన్ని విఘ్నములు జరిగిన గాని జయములు సంభవించవు. విద్యా విఘ్నములు, ఉద్యోగ ప్రయత్న

ములలో విఘ్నములు, తీవ్రమగుపోటీలు యెక్కువగా నుండకలవు. కృషి, వాణిజ్యములలో లాభము. రాచకీయవేత్త లుందురు. విదేశయానములు తరుచుగా నుండును. కీర్తి వంతు లగుదురు. రాచకీయముగా నపకీర్తి నికూడ పొందుచుందురు. సంసార విషయములు ప్రతికూలము. కొందఱు బ్రహ్మచారు లై పర్వతసంచారము లొనరించెదరు. శని యోగించును.

## 54

వీరతి తెలివితేటలు కలవారు. వైద్యశాస్త్రమునం దభిమానము కలవారు. రసౌషధములు చేయుట, విక్ర యించుట వృత్తిగా గలవా రగుదురు. వ్యవసాయము చేసిన లాభించును. ఉద్యోగము లొనరించెదరు. గుమాస్తా యుద్యో గముల కనుకూలించెదరు. గాయముల వలన గాని, రణముల వలన గాని బాధలు పడుచుందురు. శస్త్రచ్ఛేదములు జఱుగ వలయును. అంగారకుడు వీరి జన్మలగ్నములలో శుభుడు. దశ యోగించును.

## 55

వీరికి సుఖదుఃఖములు సమానము. లాభ నష్టములు నంతియే. వీరివాక్కుతి కఠినము. చదువుకొని యుద్యోగములు లేక సంచరించుచుందురు. వీరికి బూతులుమాటలాడుటయనిన సంతసము. సాధారణముగ ధనవంతుల యిండ్ల జన్మించెదరు.

వర్ధీవ్యాపారము లొనరించుటయందు నేర్పరులు. తనుస్కాలమున ధనవంతులగుదురు. ధనముకొఱకేపనియైన చేయుదురు. రవి శుభుడు.

## 56

సాధారణముగ వీరు పేదలయిండ్ల జన్మించెదరు. ఏక సంతగ్రాహులగుదురు. ఇతరుల సహాయము వలన విద్యను సంపాదింతురు. ప్రతిభాషయందును వీరికభిమాన మెక్కువ " Research scholars " అగుదురు. కొందఱు దమతెలివి తేటలవలన విద్యాధనవంతులగుదురు. కారులవ్యాపారములు, మోటారుకారులు స్వంతముగా కలిగి యుండుటగాని, తత్సంబంధములగు నుద్యోగములుకాని కలిగి యుందురు. వీరికి 16 సం॥ లు వచ్చులోపలనే పితృసంబంధమగు ఆస్తిపోగలదు. తదుపరి వీరు సంపాదించుకొందురు. అధికార ప్రాపకమువీరి కెక్కువ. రసికులు. న్యాయ శాస్త్రమువలన జీవించెదరు. చంద్రుడు శుభుడు. వీరిలో గొందఱు చోరులగుదురు. అన్యాయముగా ధనముసంపాదించెదరు. లంచములు గ్రహించుటలో మంచినేర్పరులు. 29వ సంఖ్యాఫలితములు సరిపోవును.

## 57

భాషా విషయములలో వీరలారి తేరినవారలు. ఉపాధ్యాయులుగా రాణించెదరు. పుస్తకములు చదువుట

వీరి కభిమానము, విమర్శకాగ్రేసరు లగుదురు. ఆ విమర్శనము లోకక్కప్పుడు తప్పు త్రోవల బట్టినను విద్యావిషయములలో గొప్ప గౌరవములు, బిరుదములు సంపాదించెదరు. ఆచార వ్యవహారములు, వీరికి సరిపడవు. సాధారణముగా గురుచండాల యోగము వీరికిపట్టును. తరుచుగా వీరు ధనమునకు గష్టపడుచుందురు. కాని జీవితము సక్రమముగా వెళ్ళును. గురుడు శుభుడు. సంతాన నష్టముండును. గొప్ప వారని వ్యవహరింప బడుదురు. అధికారము కలిగి యుందురు. 21 సం॥ ము మంచిది.

# 58

వీరిబుద్ధి సాధారణముగా వక్రమార్గమున నడచును. మంచి విషయములను చెడు విషయములుగా భావించుచు వాదములు చేయుచుందురు. పుట్టుట పెద్ద వంశములోనైనను తక్కువ కులము వారితో భోజనము లొనరించుచు, భ్రష్టులయి పరులను విమర్శించుచుందురు. ఇతరులనువిమర్శించుటలో వీరగ్రేసరులు. ఉపన్యాస ధోరణి కలిగి యుందురు. చేయునది తప్పుడు వాదమైనను ప్రజలను తనపక్షములోనికి త్రిప్పుకొను చుందురు. విద్యా విఘ్నములున్నను విద్యావంతులు, పిమ్మట ధనవంతులు నగుదురు. అధికారము కలిగియుందురు. ఆడిటింగు డిపార్టు మెంటునందు అందెవేసిన చేతులు. వీరికి, రవి, రాహువులు యోగ కారకులు.

# 59

వీరలకు వర్తకములో నేర్పరత్వ ముండును.పితలాటకపు స్వభావము. చీటికి మాటికి పోట్లాడుచు ముకోపము కలిగి మహనీయులనుకూడ ద్వేషించు చుందురు. చూచుటకు శాంత స్వభావులుగా నుందురు కాని చేతలలో భయంకరులు.

జనవశీకరణ శక్తి యెక్కువ. 41 సం॥లో వర్తక వ్యాపారములలో నష్టపడెదరు. 43 సం॥ గొప్పలాభము. ప్రభుత్వోద్యోగములు, యిన్సూరెన్సు కంపెనీలలో నుద్యోగ ములుకలిగి యుందురు.వీరికి బుధుడు శుభుడు.దశ యోగించును.

# 60

వీరతి సుకుమారులు. దయాదాక్షిణ్యములు వీరి సొమ్ము. కవులు, జ్యోతిష్కులు, పండితులు, శాస్త్ర రాచ కీయవేత్తలు, వారు వీరననేల అందఱు యిందులో నుందురు. న్యాయవాదవృత్తిలో నెక్కువ భాగము రాణించెదరు. శిల్ప శాస్త్రజ్ఞు లుందురు. వీరికి 24 సం॥ము నుండియు కలిసి వచ్చును. 33 సం॥లో నధికారము.ఉన్నతపదవి సంభవించును. 42 సం॥ములో గొప్ప మార్పు వుండును. విలాస చింతనలు కలిగి తన్మూలమునధనము ఖర్చు చేయుదురు. భోగలాలసు లగుదురు. పత్నీప్రణయము వీరికెక్కువ. అకస్మాద్ధనలాభము కలుగును. స్త్రీలకీసంఖ్యచాల మంచిది. వీరికి శుక్రుడుశుభుడు.

# 61

వీరు విద్యా విషయములలోను, ప్రపంచ పరిస్థితుల లోను గొప్పవారలే గాని, అదృష్టమునకు దూరులు. ఏ కార్యము ప్రయత్నించినను, నయ్యది వెనువెంటనే నెరవేరక కష్టములు కలుగుచుండును. వీరికి సర్వకాల సర్వావస్థలయం దును సంచారము లుండును. కంపెనీలకు యేజంట్లుగానుండి ఖ్యాతిగాంచెదరు. 25 సం॥ము మంచిది కాదు. 34 సం॥ము మంచిది. కేతువు శుభుడు. అమితముగా యోగించును.

# 62

వీరు శారీరక, మానసిక, నైతికబలము కలిగి యుం దురు. సాధారణముగ బాల్యములో తండ్రి సంబంధమగు ఆస్తిని పాడొనరించెదరు. బంధువుల సహాయముచే విద్యా వ్యాసంగ మొనరించెదరు. కృతజ్ఞత వీరికి తక్కువ. వస్తువులు మరమ్మతు చేయువారుగా వీరు పనికి వత్తురు. గడియారములు, మోటారుకారులు మొదలగునవి చేయుట, బాగుచేయుటలో గడుంగడు సమర్థులు. శని శుభుడు.

# 63

వీర లన్నివిషయములలో సమర్థులు. ప్రతిశాఖయందును నుద్యోగములు చేయుదురు. లెక్కలలో వీరికి తెలివితేట లమితముగా నుండును. పుస్తకములు వ్రాయుదురు. వృక్ష

శాస్త్రము చదువుదురు. కత్తులు మొదలగునవి చేయుట, వాడుటలో సమర్థులు. కొంచెము కష్టమునకుగూడ సహించలేరు. అంగారకుడు శుభుడు. గొప్పవా రగుదురు.

# 64

ఏదియో యొక యుద్యోగము చేయుచు కాలము వెళ్ళబుత్తురు. ఊరక కూర్చొన లేరు. చీమవలె ధనము సేకరించెదరు. చదువుటయం దతిశ్రద్ధ కలవా రగుదురు. పత్రికా సంపాదకులుగా కీర్తి సంపాదించెదరు. రాచకీయ నేత్తలు కాగలరు. వీరిలో గొంద రుచిత విద్యాలయములు నెలకొల్పి బీదలకింత విద్యాదానము చేసెదరు. ఇంజనీరింగు శాఖలో చిన్న చిన్న యుద్యోగములు చేసెదరు. రవి శుభుడు.

# 65

వీరికి విదేశ యాత్రలు, విదేశములలో విద్యావ్యాసంగము ,విదేశవస్తు వ్యాపారములు నుండును. నీటిమీద సంచారము లెక్కువగా నుండును. ఎక్కువగా ప్రయాణములు చేయుచుందురు. దేశమంతయు చూచెదరు. వీరల కనేక విషయములలో పాండిత్య ముండును. పర దేశములలో నెక్కువ గౌరవము సంపాదించెదరు. హృదయ రోగముండును. వీరికి చంద్రుడు శుభుడు.

# 66

వీరు గ్రంథకర్తలు. తర్క, వ్యాకరణ, వేదాంతశాస్త్రములలో ప్రవేశముండును. వీరు నుడువు వేదాంతవాక్యములు విదేశీయులు కూడ శిరసావహించుచుందురు. అనేక బహుమానములు పొందెదరు. పెద్దయుద్యోగములు చేయుదురు. ఉపాధ్యాయ వృత్తికి వీరు దగినవారు. దేశాంతరములయందు వీరి ప్రతిభ అపారము. విశ్వవిద్యాలయములకు గాని, తత్తుల్యమగు సంస్థలకు గాని అధికారులై యుండి పలువుర మన్ననలకు పాత్రులగుదురు. విద్యావిఘ్నములు వీరికున్నను తెలివితేట లమితముగా నుండును. మనోవిచారము లెక్కువ. కొందఱు బ్రహ్మచారులుగనే యుందురు. గురుడు శుభుడు.

# 67

వీరు పాశ్చాత్య సంప్రదాయములు కలిగి హూణ విద్యా పారంగతులై నుద్యోగములు చేయుచుందురు గాని అదృష్టము వీరికి సున్న. ఈసంఖ్య సంఖ్యాశాస్త్రములో అతి చెడుసంఖ్య. రాహువు యోగించును.

# 68

వీరలు సౌమ్యస్వభావులు. ఇతరులను దమ స్వాధీనము చేసుకొనుటలో నతి సమర్థులు. పైసకూడ ఖర్చుచేయరు. గుమాస్తా యుద్యోగములకు అనుకూలింతురు. బుధుడు, శుభుడు. మలల వ్యాధి వీరికుండును. హరిదాసులు.

# 69

వీరిలో, విద్యావంతులు, విద్యావిహీనులు, ధనవంతులు, పేదలు, అందరు నుందురు. సాధారణముగ నేదియో యొక కళయందు వీరికి పాండిత్య ముండును. స్త్రీ మూలమగు ఆస్తి సంక్రమించును. అతి వ్యభిచారు లవుదురు. శుక్రుడు శుభుడు.

# 70

వీరలు యోధులు. ఒకరి వద్దనుండి యొకరి వద్దకు సందేశములు కొనిపోవుటలో సమర్థులు. వీరు తగవులాటలు తీర్చుచుందురు. వ్యవహార జ్ఞానము కలిగి యుందురు. కొందఱు అకస్మాత్తుగా గొప్ప వారగుదురు. కేతువు శుభుడు.

# 71

వీరిలో, విప్లవకారులు, బందిపోటు దొంగలు, నుందురు. సంఖ్యా శాస్త్రములో నీయది భయంకర సంఖ్యగా శాస్త్రజ్ఞులు వాడియుండిరి. ఈ సంఖ్య కలవారితో నందఱు జాగరూకులై యుండుట మంచిది. హంతకులు కూడ నిందులో నుందురు. కాని విద్యా విషయములలో జాల తెలివి గలవారు. శని యోగించును.

# 72

సంఖ్యా శాస్త్రములో నీసంఖ్యమంచిది. ఈ సంఖ్య కలిగినవారుభూస్వాములుగాని జమీందారులుగాని కావచ్చును తెలివి తేటలుండును. ఉద్యోగము అంతగా నుండవు. గాయములు, రణముల వలన బాధలు మాత్రముండును. 27 సం॥ము మంచిది. 36 సం॥ములో లాభము, కొన్ని ప్రమాదలు నుండవచ్చును. అంగారకుడు శుభుడు.

# 73

వీరిలో గొందఱు కీర్తివంతులు కాగలరు. కారాగారముల కేగెదరు. వీరి వాక్కు ప్రభు శాసనముగా నుండును. మహాత్ములనియు, భగవ దంశ సంభూతులనియు వ్యవహారింప బడెదరు. కొందఱు ముద్రాధికారము కలిగిన పెద్ద యుద్యోగము లొనరింతురు. న్యాయ వాదులుగా నుందురు. రవిదశ అఖండముగా యోగించును.

# 74

వీరలకు విద్యా ధనసుఖము లుండును. గానిఆరోగ్యము సరిగా నుండదు. అకస్మాత్తుగా రోగముల పాలగుచుందురు. ఉబ్బసము, దగ్గు మొదలగు రోగము లుండును.సామాన్యము లగు నుద్యోగములు చేయుదురు. చంద్రుడు శుభుడు.చంద్రదశ యోగించును.

# 75

వీరల కన్నిలక్షణము లుండును. కాని నమ్మరాదు. చెప్పునది యొకటి, చేయునది యొకటి చేయుచుందురు. వీరికి ప్రపంచములో గౌరవముమాత్రము విశేషముగా నుండును. ధనవంతులయి, పేదవారిని యేడ్పించు చుందురు. వడ్డీ వ్యాపారులు. ధనగర్వముచే నెంతకార్యము నైనను చేయు దురు. గురుడు శుభుడు.

# 76

అధికారాది యోగములు కలిగి యుందురు. ప్రపంచ పరిస్థితులలో ననగా కుటుంబ, ధన పరిస్థితులలో జాలకష్టము లనుభవించువా రగుదురు. ఉద్యోగము చేయుచున్నను కష్ట ములు పడుచుందురు. ఇతరుల వలన నపకారములు జరుగు చుండును. 4, 13, 16 సంఖ్యలవారికి వీరికి ఫలితములు సమానముగా నుండును. ఒకపక్షమునకు నాయకులై యుండి కొన్ని భయంకరములగు కార్యములు చేసెదరు. రాహువు శుభుడు.

# 77

వీరిలో ననేకులు వైద్యవృత్తివలన జీవించెదరు. కాంపౌండరులకు అచ్చుపనివారలకు అనుకూలించు సంఖ్యఇది. 5, 14 సంఖ్యల ఫలితములు వీరికి వర్తించును.

# 78

వీరలలో, న్యాయవాదులు, భౌతిక రసాయన శాస్త్రజ్ఞులుందురు. సినిమాలలో సంగీతము నేర్పు వారలుగానుందురు. సినిమాకథలను వ్రాసెడివారును సినిమా దర్శకులును నగుదురు. హరిదాసులలో నెక్కువుందురు. 15, 33 సంఖ్యల ఫలితములు వీరికి సరిపోవును. శుక్రుడు శుభుడు.

# 79

వీరు కవులు. ఆకాశ సౌధములు నిర్మించు చుందురు. నూతన విధానములు, నూతన సిద్ధాంతములు, నూతనోద్దేశ్యములు నుండవలయునని ప్రతి నిమేషము యోచించు చుందురు. ఆరోగ్యము సరిగానుండక బాధ పడుచుందురు. చంద్రకేతువులు వీరికి శుభులు.

# 80

పత్రికా సంపాదకులు, సినీమా డైరక్టరులు, టెన్నిసు, క్రికెటు, మొదలగు నాటలలో ప్రవీణులు నుందురు. పేరు ప్రతిష్టలు కలిగిన వారగుదురు. పురాణ విద్యా పారంగతులు. శని శుభుడు. కొందఱకంగ వైకల్యాది దోషములు 35 సం॥ లో నుండ గలవు.

ఈపైన వ్రాసిన 80 సంఖ్యలలో అనుకూల, మిశ్రమ, ప్రతికూల సంఖ్య లున్నవి. ఈదిగువ సంఖ్యలను గమనించి తమ నామములను సరిచేసుకొన వచ్చును.

| | |
|---|---|
| అనుకూలము | 1 2 6 9 10 15 24 27 37 42 51 60 70 78 |
| మిశ్రమము | 3 4 5 7 11 12 16 18 21 25 30 33 34 36 43 45 50 63 72 |
| ప్రతికూలము | 8 17 26 35 40 44 47 49 58 62 67 80 |

ఇందులో జేరని సంఖ్యల ఫలితము లిదమిద్ధమని నిర్ణయించుట కవకాశము లేదు.

★

# ఆంగ్లమాసములలో బుట్టినవారి ఫలితములు

**జనవరి:**—సాధారణముగా వీరు ఆసుపత్రులలో జనన మొందెదరు. ఆరోగ్య వంతులు, సౌందర్య వంతులు నగుదురు. ధనవంతుల గృహములలో జన్మించెదరు. తండ్రులు కొంత అధి కారము కలిగి యుందురు. విద్యా విషయములలో వీరికి విఘ్నములుండును. కొందఱు బలశాలురు, ధైర్యవంతులు,

వీరులు నగుదురు. యుద్ధాపేక్షలు కలవారు. ఆటలలో నేర్పరులు.

ప్రభుత్వోద్యోగులు, వ్యాపారులు, పండితులు నవ్వుదురు. లోహముల వ్యాపారములు, సామానులు, గడియారములు, మిషనులు బాగుచేయుటలో నేర్పరులై యుందురు. దూరదేశ సంచారములు, విదేశములలో విద్యావ్యాసంగ మొనరించువారు నవుదురు. చరిత్రలు చదువువారలు వ్రాయువారును కాగలరు.

వీరతి సుకుమార హృదయులు. స్నేహితుల మూలమునను, పరుల మూలముననను దమ ఆస్తిని కొంత పోగొట్టుకొందురు.

వీరలకు కోర్టు వ్యవహారము లెక్కువ. దావాలు వేయుట, సాక్ష్యములు చెప్పుటలోను సమర్థులై యుందురు. పరోపకారపారీణులును నగుదురు.

రాచకీయ వేత్తలు, శాస్త్ర వేత్తలు కాగలరు. 24 సంIIముల వఱకు చదువు. పిమ్మట అనేక శాఖలలో నుద్యోగము లొనరించెదరు. నటులు, నాట్య కళలో ప్రవీణులు, సినిమా ప్రపంచములో గొప్పవారును కాగలరు

రసాయన, భౌతిక, వేదాంత శాస్త్రములలో ప్రావీణ్యము కలిగి, సత్కర్మల యందపేక్ష కలిగి యుందురు.

కొందఱకు భోజన, మత, నియమములుండక, అన్య మతాభి లాషులై, సంచరించు చుండెదరు. ఈ మాసములో బుట్టినవారు ప్రయోజకులు కాగలరు. వీరిలోగొంద ఱల్పా యుర్దాయము గలవారుందురు. క్షయ మొదలగు భయంకర వ్యాధులచే బీడింపబడువారును నుందురు. కాని వీరి తెలివి తేటలపారములు.

ఫిబ్రవరి:—వీరు కొంతకష్టముమీద తల్లులకు జనించె దరు. బలహీను లగుదురు. కాని తెలివి తేటలు కలిగి, విద్యా వంతులై గొప్ప గౌరవము కలవారగుదురు. రెండవ సంవత్సరము మంచిదికాదు. పదియవ సంవత్సరములో గొన్ని దోషములు. 20 సం॥ను మంచిది. కవులు, గాయకులు చిత్ర కారులు నవుదురు. మాసాంతమున జనియించిన వారిలో న్యాయవాదులు, వైద్యులు నుందురు. వీరి కాయుర్దాయ మెక్కువ. భయము వీరికెక్కువ. చావనిన భయ పడుదురు.

అనుమానములు వీరి కెక్కువ, అతిగా మాటలాడు వారును, ముక్కోపులు నవుదురు. రైల్వేశాఖయం దుద్యోగ ములు కలిగి నీచముగా ధనము సంపాదించెదరు. కొందఱు

ఫూటకూళ్లవలన జీవించెదరు. వీరి యభిప్రాయములు చాల గంభీరములు.

సంగీతోపాధ్యాయులుగానుండి, పాఠములు మొదలగు నవి చెప్పుటవలనను, పాటకచ్చేరీలవలనను, నటకులుగా నుండియు ధనము, కీర్తియు సంపాదించెదరు. హరికథలు చెప్పుటలో సమర్థులు. వ్యవహారజ్ఞానము కలిగినవారలై, అతిపట్టుదలగలిగి, పరులనుసాధించుచు, తన్మూలమున ధనలాభము, వ్యయముకలిగియుందురు. అన్యాయమునైన సహించనివారై యుందురు. మిత్రవాత్సల్యము వీరికిమెండు. మిత్రులకు సహాయములొనరించుచుందురు. మిత్రులకై పరుల కపకారములు చేయుటకు జంకరు. ఏకాంతముగా వీరుకాలము గడపలేరు. ఎప్పుడును సంచారమొనరించుచుందురు. వీరికి దేహాభిమానముతక్కువ. అదృష్టము వీరికి దూరము. ఇతర ఆస్తులు సంక్రమించును — వీరలకు విద్యావిఘ్నములు యెక్కుడుగానుండకలవు. ధాన్యవ్యాపారములు, కంట్రాక్టులు చేసినలాభము. వీరికి 37 సం॥ మునుండియు యోగించును. 43 సం॥లో స్థానచలనము. భూసంపాదనము. పూర్ణాయు ర్దాయము కలవారు.

**మార్చి**:—ఈనెలలో అన్ని రకములవా రుందురు. రాచకీయవేత్తలు, మేధావంతులు, ముద్రాధికారము గల

యుద్యోగులు వారు వీరనసేల! మహాపురుషులును నుందురు. కొందఱు బాల్యములో భ్రష్టులై 24 సం॥ములు దాటిన పిమ్మట గొప్పవా రగుదురు.వీరలకు శీలము సరిగా నుండదు. స్త్రీలవిషయమున వక్రమార్గమున సంచరించెదరు, కాని ఆ జాతికి నుపకారము లొనరించెదరు. సంఘసంస్కర్త లవుదురు. వ్రాతమూలమున వీరు ధనార్జన మొనరించెదరు. స్త్రీధనము వలన గొందఱు జీవించెదరు.

విప్లవకారులు, బందిపో టొనరించువారును నీమాస ములో బుట్టుదురు. ఏదియొ యొక విషయమునందు వీరు సమర్థులై యుందురు. అద్దానియందు కీర్తియో, అపకీర్తియో సంపాదించు చుందురు.

మఱియు పరమహంసలై ప్రపంచమునకు మహోప కారములుచేయు మహనీయులును నుందురు. 15 వ తేదీ నుండి 24వ తేదీలోపల బుట్టిన వారిలో కవులు, పౌరాణికులు నుందురు. వీరివా క్కృతి సౌమ్యము. సంగీత విద్వాంసులు, గాయకులు నవుదురు. 6వ తేదీనుండి 15 వఱకు న్యాయ వాదులు, ముద్రాధికారము కలవారలు నగుదురు. 25 నుండి 28 వఱకు ఆటలలో సమర్థులు. అందు ప్రమాదములకు లోనగుదురు. అంగవైకల్యములుకూడ నుండగలవు. ముప్పది యవ తేదీ పుట్టినవారికిగూడ నీయది వుండును. పత్రికా

సంపాదకులునై, ప్రతివారిని విమర్శించెదరు. వీరితరుల గొప్ప తనమును సహించలేరు.

వీరికి ముప్పది సంవత్సరముల వయస్సులోనొకమార్పు కలుగును. ఈ మార్పుమంచిది. 37 సం॥ ములవఱకు అటులనే యుండును. 43 నుండి 48 వఱకు నొకవిధము. 48 నుండి 57 వఱకు నొకవిధము. — 18 వ తేదీన పుట్టినవారు సాధారణ ముగా నుపాధ్యాయులై, కీర్తిగాంచెదరు. వీరికుద్యోగములలో నష్టములు కలుగుచుండును. ఇతరులచే నాకర్షింపబడు చుందురు. పరోపకారపారీణులగుదురు. సామాన్య కుటుంబ ములలో జన్మించెదరు. రసాయన, గణితశాస్త్రజ్ఞులగుదురు. సచ్ఛీలము కలిగియుందురు. 30 సం॥ ములు దాటినతమపరి గాని వీరికి యోగించదు. 32 సం॥ లో పితృసంబంధమగు దోషములుండును. వీరలకు భార్యానురాగమధికము.

ఏప్రిల్:—మార్చి నెలలో బుట్టినవారికిని, యీ నెలలో బుట్టిన వారికిని గొన్ని ఫలితములు సరిపోగలవు. కేవల మధికారగర్వము కలిగి మదోన్మత్తులై ప్రపంచమును ద్వేషిం చెదరు. ఇతరుల కుపకారము లొనరించుట వీరియందుండదు. దయాదాక్షిణ్యము లుండవు. మైపు, పార్టుహాండు మొదలగు పరీక్షలలో ప్రథమశ్రేణిలో గృతార్థులై కీర్తి

గొంచెదరు. "మేము గొప్పవారము, ప్రపంచ మంతయు మా మీద నాధారపడి యున్నది. మేము లేనిది ప్రపంచమే లేదని" డాంబికములు పలుకుచుందురు. 12 వ తేదీనుండి 18 వ తేదీ వరకు బుట్టినవారు గొప్పవా రగుదురు. వీరిని ప్రపంచము గౌరవించును. గౌరవాధికారములు కలిగి యుందురు. వీరి కీర్తి దిగంతవిశ్రాంతమై యుండును. గ్రంధకర్తలు కాగలరు.

8 నుండి 26 వ తేదీల వఱకు బుట్టినవారు సాధారణ ముగ భీమాకంపెనీలు స్థాపించుట, భీమావ్యాపారములు చేయువారు కాని, భీమాకంపెనీలలో నుద్యోగములు చేయు వారుగాని, పోలీసుశాఖయం దుద్యోగములు చేయువారు గాని కావచ్చును. వీరలకు వాహనసుఖము లుండకలవు. వీరిలో జమీందారు లుందురు. పలుకుబడి యుండును. త్రాగుబోతులు, వ్యభిచారులు నవుదురు. వీరలు దమ ఆస్తి నంతను పోగొట్టు కొందురు. లాటరీ మొదలగు వానిలో ధన లాభము కలిగి తిరిగి ధనవంతులు కాగలరు.

వీరికి 8, 17 సం॥ములలో మార్పు లుండును. 26 సం॥ మున ప్రపంచ పరిస్థితులలో యోగించును. కాని ధనమునకై యనేకములగు నగచాట్లు పొందుదురు. 30 సం॥ము నుండి 33 వఱకు అనేకవిధములగు దోషము లుండును. 36 నుండి 42 వఱకు అనుకూలమగు వత్సరములు. వీరతి గంభీరులు. ఆప్త

బంధు విరోధములు మిత్రవిరోధములు తఱుచుగా నుండ కలవు.

మే:—కవులు, జ్యోతిష్కులు, శిల్పులు, రసాయన శాస్త్రజ్ఞులు నెక్కువగా నుందురు. ఊహా ప్రపంచములో నోలాలలాడుదురు. తామాచరించక, ఇతరులకు మంచిమార్గ ములు చెప్పుచుందురు. న్యాయశాస్త్ర ప్రవీణులుకాగలరు. కొందఱతినీచాభిప్రాయములు కలిగి, నీచస్త్రీ సాంగత్య మొనరించుచు, ఉన్న ఆస్తియంతయు నాశన మొనరించి, దేశాటన మొనరించువారగుదురు. వీరిలో గుల్మవ్యాధులు గుల్మవ్యాధులు, నేత్రవ్యాధులు కలవారుందురు. ఈ వ్యాధు లచే మృతిపొందువారును నెక్కువగానుందురు. ఈ మాస ములో బుట్టిన స్త్రీ లదృష్టవంతులు కాగలరు. వారల బెండ్లి యాడినపురుషులకు, అనేకవిధములుగా గలిసివచ్చి, ధన, రాజ్య, సుఖములుకలుగును. భౌతిక, రసాయనిక, పదార్థ విజ్ఞానశాస్త్రములలో బండితులుందురు. 9 వ తేదీనుండి 15 వ తేదీవఱకు జనియించిన వారిలో సైన్సు పరీక్షలయం దు తీర్ణులై, పేరుప్రఖ్యాతులలోనికి వత్తురు. అన్యమతాభి లాషులుమెండు. భక్తుడననియు, యోగిననియు చెప్పుచు, ఇతరులను మోసగించుచు భ్రష్టవాదములుచేయుచు కొంద ఱుందురు. సౌమ్యులరీతి నటించుచుందురు. అనేకులు "సహాకార"

శాఖయందుద్యోగములు గలవారుండిరి. ఆశాఖయందు గౌరవములు సంపాదించెదరు.

వీరికి సాధారణముగ 5. 14 సం॥ ములు మంచివిగా నుండవు. 25 సం॥ లో మార్పుఉండి అప్పటినుండియు జీవితము స్థిరపడును. 26 నుండి 32 సం॥ ము వరకు యోగము. 33 నుండి 40 వరకు అధికారయోగములు. 50 సం॥ ములో నూతనమార్పులు. వీరిలో జాలమంది విలాసవస్తువులు తయారొనరించుటయందు నేర్పరులు.

జూన్:—జనవరి నెలలో బుట్టినవారి గుణములు వీరిలో నెక్కువగా నుండకలవు. అభిప్రాయములు, అధికారములు వారివలెనే వుండకలవు. కాని వారికంటె వీర ద్రుష్టవంతులు. వీరి హృదయములలో నున్న విషయమెవరును కనుగొన జాలరు. వాక్కుతి కఠినము. బూతులు పల్కుచుందురు. ఇతరులను (విరోధులను) సాధించుటలో వీరగ్రేసరులు. పట్టిన పట్టు వీడని దిట్టలు.

హూణవిద్యలో ప్రవేశముండును. రిజిస్ట్రేషన్, పోలీసు ఇన్ కంటాక్సు, శాఖలలో నుద్యోగములు చేయుదురు. పశువుల డాక్టరులుగా పనికి వత్తురు. "ఎక్సైజు" శాఖలలో మాసాంతమున జనియించిన వారిలో నుందురు. అన్యాయ

ధన సంపాదన ముండును. 9 నుండి 18 వ తేదీలోపల రివిన్యూ శాఖకు పనికివత్తురు. 18 నుండి 27 వఱకు నుపాధ్యాయులుగా రాణించెదరు.

1వ తేదీనుండి 7వ తేదీలోపల బుట్టినవారు రిజిస్ట్రేషన్ శాఖలో నుందురు. గౌరవము వీరిసొమ్ము. అన్యాయమనునది వీరికి గిట్టదు. దయాంతః కరుణ కలిగిన వారగుదురు. వీరలకు బూర్ణాయుర్దాయ ముండును.

15, 18, తేదీలలో జన్మించిన కొందఱు మాత్రము వేదశాస్త్ర సంపన్ను లగుదురు. యజ్ఞయాగాది క్రతువుల యందాదరముకలిగి, చేయుటలో, చేయుంచుటలో జేయుదురు. పేదగృహములలో జన్మించెదరు. 23, 24, తేదీలు గాయకులు, హరిదాసులు కాగలరు. 27 తేదీ, రాచకీయ వేత్తలు. వీరికీర్తి చిరస్థాయిగా నుండును. 30వ తేదీ ముద్రాధికారయోగము కలిగినవారు జన్మించెదరు.

వీరికి 9, 18 సం॥లు చాలమంచివి. అనేక విషయములలో బాగుండును. 27వ సంవత్సరము యోగము. 33 సం॥ము అధికారము, గౌరవములు. 43 సం॥ము అంత మంచిది కాదు. 45 నుండి 51 వఱకు మంచిది. ఉద్యోగాభివృద్ధి. అధికారము.

ఈ మాసములో బుట్టిన పెక్కురిపుడు సినీమాలలో దిరుగుచున్నారు. సంగీత జ్ఞానము కలవారు. నటకులు. స్త్రీ పాత్రలకు అనుకూలించెదరు.

జులై :—వీరల కాకస్మిక ప్రమాదములు తరుచుగా నుండును. ఆకాశయానములు, సముద్రయానములు కలవారై ప్రమాదములకు లోనగుచుందురు. మంచి వంశములలో జన్మింతురు. పండితులు. ధనవంతులు నగుదురు.

పది సంవత్సరముల లోపల (గొందఱకు) పితృ భాగ్యము నష్టమై, వీరు పెద్దవారైన తదుపరి నష్టమైన ఆస్తిని సంపాదించెదరు. న్యాయవాదులు, కవులునై అనేకవిధము లుగా జీవించెదరు. వీరికి కోపముమెండు. అదిదీర్ఘకోపము కాక క్షణకాలమేవుండును. హృదయము మంచిది. బంధు ప్రేమ, బీదసాదలయెడదయ, సోదరానురాగము కల్గియుం దురు. కొందఱు నీచముగాధనము సంపాదించెదరు. నీచాభి ప్రాయములుండును. మోసముచేయుటకు జంకరు. కాని యామోసము దాగునది కాక, వెల్లడి యగును. 18 సం॥ము 24 సం॥ ములు మంచివి. 27 సం॥ మునుండియు, 34 వఱకు విశేషముగా యోగించును. అనేకాలోచనలుకలవారగుదురు. రివిన్యూశాఖయం దుద్యోగములు చేయుదురు. క్రమముగా

వృద్ధికి వత్తురు. 9, 12 వ తేదీలవారుఠవిద్యా శాఖలో జేరుదురు. 23, 24 తేదీలలోకవులు, గాయకులు, హరిదాసులునుందురు. రాచకీయవేత్తలు 27 నుండి యుందురు. వీరి కాధ్యాత్మిక చింతన లెక్కువగా నుండును. తర్క, వేదాంతములయందు పాండిత్యము కలవారగుదురు. బాల్యములో హూణవిద్యా భ్యాసమొనరించి,అనంతరము భగవద్భక్తులై ప్రపంచమునంతను భక్తిమయముగా జేయువారలు నగుదురు. పీఠాధిపతులు కాని, తత్తుల్యులు గాని నవుదురు. వీరి నామము ప్రపంచము లో నాటుకొని యుండును. భగవంతుని రీతిగా నర్చించెదరు.

ఆగష్టు:—ఈ నెలలో జన్మించినవారు ప్రతివిషయము నందును ప్రజ్ఞను సంపాదించెదరు. అన్ని శాఖలయందును నుద్యోగములు చేసెదరు. అవియు గౌరవములు కలిగినవిగా నుండును. వీరలు ధనవంతులుకాజాలరు. ధనవంతులయిండ్ల సాధారణముగ పుట్టరు. భాగ్యవంతులకన్న నెక్కుడగు భోగ ముల ననుభవించెదరు. 5, లేక 6 సం॥ ములలో వీరికి అనారోగ్యము. 11 సం॥ ములవరకు అటులనే యుండును. అటనుండి 17 సం॥ లవరకు విద్యావిషయములలో బాగుగా నేయుండునుకాని విఘ్నములు తరుచుగా కలుగుచుండగలవు. 24 సం॥ ములవఱకు ఆటంకములు లేక జఱుగును. 20 సం॥ మువచ్చిన తదుపరి అన్యభాషాపరిచయము. కొందఱకు విదేశ

సంచారములు. మహా మహులతో బరిచయ ముండును. 33 సం॥ ము ప్రపంచము వీరిని తెలుసుకొనును. 60 సం॥ముల వఱకు ఆయుర్దాయము కలవారగుదురు. బాల్యములోనే సంగీతవిద్వాంసులు కొందఱవ్వుదురు. ఆరోగ్యముమంచిదికాదు. హృద్రోగముండును. ఉష్ణశారీరులగుదురు.

సాధారణముగ, వీరలకభిమానము, జ్యోతిష, కవిత్వ ములందెక్కువగానుండును. భాషావిషయములో విశేషము లగుగౌరవములు పొందుదురు. చరిత్రలువ్రాయుట, రాచ కీయ గ్రంధములు చదువుట, వ్రాయుట, ఉద్యోగములు చేయుటఅనిన వీరికి కుతూహలము. కాని వీరొకచో నుద్యో గములు చేయజాలరు. స్వతంత్రజీవనమునం దెక్కుడాపేక్ష కలిగి యుందురు. 37 సం॥ ములో వీరికి మార్పుఉండును. 46 సం॥ లో నీటిగండము. బాల్యములో 8 వ సం॥ లో కూడ నీటిగండముండవచ్చును. చావనిన వీరికతిభయము. కించిత్క ష్టమునుగూడ భరించజాలరు. ఊహా ప్రపంచములో దిరు గాడుచుందురు. ఆకాశసౌధములు నిర్మించుచుందురు.

శాస్త్రవేత్తలు, వేదాంతులు, సన్యాసులు, డాక్టరులు, న్యాయవాదులు, వర్తకులునుందురు. అంగవైకల్యములు కొందఱకుండును. వ్యభిచారులు, వావివరుసలులేక సంచరించు

వారుందురు. చోరులును కలరు. సభావేదికలపై గంభీరోపన్యాసము లీయువారుకలరు. మూగివారును కలరు. ఉపాధ్యాయులు కలరు. నిరక్షరకుక్షులు కలరు.

సెప్టెంబరు:—ఈ మాసములో బుట్టినవారు సాధారణముగా నుపాధ్యాయు లగుదురు. అందు ముఖ్యముగా భౌతిక వృక్ష, భూ, ఖగోళ శాస్త్రములు తెలిసిన వారుగా నుందురు. స్వతంత్ర జీవనమునం దపేక్ష కలిగి, ఆవిధముగనే సంచరించ దలంచు చుందురు గాని అటుల జఱుగదు. బ్రహ్మచర్యాశ్రమమునందే యుండవలె నని దలంచెదరు కాని పెండ్లియాడి సంతానవంతు లయ్యెదరు. కొందఱకు ద్వికళత్రయోగ ముండును. (ఏదియో కార్యముచే భార్యను విడనాడి మరియొక పెండ్లి చేసుకొందురు.)

వీరిది కుశాగ్రబుద్ధి. ఏకసంతగ్రాహు లగుదురు. సామాన్యుల యిండ్లలో బుట్టి అసాధారణ మేధావులై ధన, కీర్తి వంతులు కాగలరు. ఊరక యొక నిమేషముకూడ గడువనీయరు. ఆలోచనలయందు మునిగి యుందురు. చదువుట యనిన వీరికి సంబరము.

జనియించిన 2 వ సం॥మున గండము. 20 లో నీటి ప్రమాదముగాని, రుగ్మతగాని. 29 అధికారయోగము.

39సం॥ము. మార్పు(మంచికిగాని చెడునకుగాని)చీట్లు, టెన్నిసు, ఫుట్‌బాల్, క్రికెటు మొదలగు ఆటలలో నేర్పరులై యుందురు. 15 వ తేదీనుండి 29 వ తేదీలోపల బుట్టినవారపారమగు తెలివితేటలు గలవారలై రాచకీయవేత్తలై,నాయకులై కారాగారముల కేగి అనేక కష్టములకు లోనయి, దేశసేవ చేయువారగుదురు. వీరిని యితరులు మోస మొనరించి, కలిగిన ఆస్తిని దుర్వ్యయము చేయునటుల ప్రోద్బలముచేసి వ్యయ మొనరింపజేసి పేదవానినిగా జేతురు. (ఈయది కొందఱకు మాత్రమే.)

వీరలలో గూడ కొంద ఱితరులను మోసగించి ధనము మొదలైనవి సంపాదించెదరు. దయకు తావు లేదు వీరల హృదయములలో. కొందఱు పాధ్యాయులుగా నుండియు, స్థానిక సంస్థలలో నుండియు పరులను బాధించెదరు. నేత్రవ్యాధులు ఉండగలవు.

అక్టోబరు:—ఈ నెలలో నన్ని తెగలవారు నుందురు. వివిధ భాషలలో విద్వాంసు లుందురు. వీరలు, మహాత్ములని మహాకవులని మహాపురుషులనియు వ్యవహరింప బడుదురు.పిన్న వయస్సులోనే విద్యావంతు లవుదురు. అపుడే వీరి తెలివితేటలు ప్రపంచముగుర్తించును.24సం॥ములు దాటిన తదుపరి కొందఱకు

దూరదేశ ప్రయాణములు, విదేశములలో విద్యావ్యాసంగము, గొప్ప బహుమానము లొందుటయు జఱుగును.

వీరికి విలాస చింతనలెక్కువ. పెద్దలనుకూడ సరకు సేయక కామవ్యాపారములలో సంచరించు చుందురు. ఇది తగదని పరులు నుడివిన శిరసావహించు వారును నుందురు. మాతా, పితరుల యెడ భక్తి మెండు. 40 సం॥ లో గొప్ప మార్పు వుండును. అప్పటినుండియు పూర్వ జీవితము మారి పోయి, రాచకీయ వేత్తలు కావచ్చును. మహాత్ములు యోగులు, తత్వ విచారము లొనర్చు వారలునై, అధికార, భాగ్యవంతులు కాగలరు.

కొందఱకు 37 సం॥లో లాటరీ వలనగాని, ఇతరఆస్తి వలనగాని వ్యక్తిత్వము సంపాదించెదరు. దత్తత, పెళ్ళిటకాని, కళత్ర మూలమగు ఆస్తి కలియుటగాని జఱుగును. ఒక్కొక్క సమయమున వీరలదృష్టమునకు దూరులు. యత్న కార్య వినాశ ముండును.

కొందఱు జమీందారులై 36 సం॥లో నమితముగా ధనవ్యయ మొనరించి, అప్పుల పాలయి ఆస్తిని పాడొనరించె దరు. మఱియు సంతాన విచారము నష్టము వుండకలదు.

ప్రభుత్వాధి కారులు, ఉపాధ్యాయులు, రాచకీయ వేత్తలు, మొదలగు గొప్పవారి మాసములో జన్మించెదరు. ఈ మాసములో బుట్టిన ప్రతివాడును, నేదియో యొకవిష యమునందు గొప్పవాడే యగును.

వైద్యులలో గొప్పవారుందురు కాని కష్టముల పాలగు చుందురు. పోలీసు శాఖలో నుండిన, పలుకష్టములు చెందు చుందురు. 53 సం॥న మార్పు.

నవంబరు.—ఈ మాసములో బుట్టినవారు శాంత చిత్తులు. మృదుస్వభావము, పరోపకారబుద్ధి, కలిగినవార లగుదురు. వీరుధనవంతుల యిండ్ల జన్మించెదరు. వీరికి పూర్వము కలిగిన సంతానము కొంతనష్టము కావచ్చును. వీరుకలిగిన తదుపరి అధికారములోనున్న (వీరి) తండ్రికి ఉన్న తాధికారము కావచ్చును. వీరికి కోపము తక్కువ. సంగీత, సాహిత్య, వైద్యశిల్పములందు వీరలకభిమానము. గణితశాస్త్ర జ్ఞులగుదురు. భూములు, వాహనములు, కలిగియుందురు. వ్యవసాయము,వర్తకములొనరించిన అనుకూలించును. ప్రప్రథ మమున బలవంతులగుదురు.

సాధారణముగ 5, 6 తేదీలందు బుట్టినవార లింజనీ రింగు వ్యవసాయ శాఖలలోనుద్యోగములుచేయువారగుదురు. తరుచుగా లెక్కలు చెప్పువారుగను, పార్టుహోండు, కమర్షి

యలున్న, తెలిసినవారుగను నుందురు. 15, 17 సం॥ ములలో విద్యావిఘ్నము లుండవచ్చును. అనారోగ్యము, కుటుంబ చిక్కులునుండవచ్చును.

23 లో విశ్వవిద్యాలయ పట్టభద్రులు కాగలరు. వీ రేదియో యొక "కోర్సు" చదువుటకు విదేశములకు వెళ్లగలరు. వీరి తండ్రులు సామాన్యముగ రివిన్యూ శాఖయందుద్యోగులుగా నుందురు.

15, 16, తేదీలలో జన్మించినవార లూహాప్రపంచ ములోసంచరించుచుందురు. కవులు, చిత్రకారులు కావచ్చును. ఏదియో యొక శాఖయందుద్యోగముచేయుచున్నను, వైద్యము నందభిమానమువహించి కృషి చేయుచుందురు. వాయిద్యముల మీద సంగీతము పాడువారగుదురు. సినిమాల కుపయోగింతురు. మఱియు వీరలకు, కుక్షివ్యాధులు, స్త్రీ జాడ్యములు నుండును. వీరికి "ఆపరేషను" లపుడపుడు జఱుగుచుండును. 21, 24 తేదీలలో పుట్టినవారు సాధారణముగ పోలీసుశాఖకు పనికివత్తురు. అందు నీచముగా ధనముసంపాదించెదరు. దుర భ్యాసములకులోనై, అంత్యకాలములో నంగ వైకల్యాదిదోష ములు పొందుదురు. పక్షవాతమురావచ్చును. సంతాన విచారము లెక్కువ. పరదేశ, పరగృహములయందు నివసించుచుందురు.

26, 27, 28 తేదీలలో బుట్టినవారు, ప్రపంచపరిస్థితులలో నదృష్టవంతులు,గొప్పవారలేగాని విరోధములచేబాధలు పడుచుందురు. వీరొకరిని హత్యచేయుటకాని, యొకరిచేహత్య చేయబడుటగాని సంభవించవచ్చును. తన్మూలమున కారాగారములకేగెదరు.

27 వ తేదీ పుట్టినవారు మాత్రము, వివిధ, శాఖలలో నుద్యోగములు చేయుదురు. నూతనయంత్రములు, నూతన గణితములు, నూతనౌషధములు, తయారొనరించువారగుదురు. సామాన్యముగ 27 సం॥ మునకే వీరికున్నతాధికారయోగము పట్టును. అప్పటినుండియు వృద్ధికి వత్తురు. అప్పుడురాకపోయిన నధికారయోగము క్రమముగాపట్టును. రాజయోగము కలిగిన జాతకులగుదురు. దేవతాభక్తి కలిగియుందురు.

42, 43 సం॥ లో ఆరోగ్య భంగము. అప్పటినుండియు ప్రాణభయము. ఆపరేషన్లు జరుగగలవు. వీరిలో గొందఱకు స్త్రీవలన (మందులు) బాధలుండును. స్త్రీలకు జవదాటలేరు. 60 సం॥ ములవరకు ఆయుర్దాయము కలిగియుందురు. వీరి పేరు చిరస్థాయిగా లోకములో నుండకలదు.

డిసెంబరు:—ఆగస్టు నెలలో పుట్టినవారికిని,వీరలకును గొన్ని ఫలితములు అనుకూలించును. వీరలు బాల్యములో

శ్రద్ధగావిద్యాభ్యాసంగ మొనరించక అల్లరి,చిల్లరగా దిరుగుచు ఆకతాయులని పేరు సంపాదించెదరు. కొండల కెగ్రాకుట, గుహాలలో నివసించుట, చెట్టుచేమల కెగ్రాకుటలు కొందఱు చేయుదురు.

16 వ సం॥ ము వఱకు యిటులనే సంచరించి 17 వ సం॥ము వయస్సు వచ్చిన పిమ్మట యేరికిని దెలియకుండ, యింటినుండి పారిపోయి, అరణ్యములలోనో, పర్వతప్రాంతములలోనో కొన్ని సంవత్సరములు నివసించి మహత్తరశక్తి లోకోత్తరచరితు లగువారలుకూడ నుందురు. 17 నుండి 27 సం॥ వఱకు యోగాభ్యాసములు. సల్లోకముల జేరుటకు వలయు సాధన సామగ్రి సంపాదించుట, తత్త్వవిచారములు జఱుగ గలవు. కొందఱ కుద్యోగములు, వ్యాపారములు నుండును.మఱియు 17 నుండి 27 సం॥ముల లోపల విద్యయంతయు బూర్తి అయి 28 సం॥లో జీవితము స్థిరపడ గలదు. 24 సం॥న కుటుంబ చిక్కులు, ధననష్టము. 25 నుండి 31 వఱకు అధికార ప్రాపకము. కృషి, వర్తకములు, వ్యసాయ మొనరించిన కలిసి వచ్చును. కొంతకాలము వఱకు వ్యవసాయముచేసి పిదప వ్యాపారము చేసెదరు. 32 సం॥ము నుండి యిది సంభవించును. ఇతరులవలన వీరికి విద్యావిఘ్నములుగాని, ఆస్తి నష్టమగుట గాని జఱుగును. కొందఱకు బాల్యములోనే

తల్లిదండ్రులు గతించెదరు. కొందఱకు 40 సం॥ములు దాటిన తదుపరి జఱుగును.

21 నుండి 33 సం॥ ములలో నూతన యత్నములు. నూతన నివాసములు, నూతనాధి కారములు వుండును. కుక్షి వ్యాధులు (కడుపు నొప్పి), మొదలగు వాతజాడ్యములుండును. 35 సం॥ము మంచిది కాదు. 37 నుండి 43 వఱకు అన్ని విషయ ములలోను యోగించును. 43 నుండి 54 వఱకు యోగములు, గౌరవములు, పూర్ణాయుర్దాయ ముండును. 57 నుండి 63 వఱకు యోగాభ్యాసము.

ఈ నెలలో బుట్టిన వారలు, సాధారణముగ, విద్యా ధన ప.తులయి, వేదాంతులు, కవులు, గాయకులు, అధికార వంతులు కాగలరు.

★

# ప్రశ్న చెప్పు పద్ధతి

ప్రశ్న అడుగువారిని 30 సంఖ్యలలో నొక సంఖ్య చెప్పవలసినదిగా అడిగి,అది యొకచో నుంచుకొని ఆసంఖ్యకు ఆనాటి వారసంఖ్య, ప్రశ్న అడుగువాని పేరులో మొదటి

అక్షర మేమగునో (ఆంగ్ల భాషలో) ఆ అక్షరసంఖ్యను కలిపి 30 చే భాగించి క్రిందవ్రాసిన తరగతులలో నేతరగతిలో నా సంఖ్య వున్నదో చూచుకొని ఆఫలితమును చెప్పవలయును.

| వారముల పేర్లు | సంఖ్యలు |
|---|---|
| ఆదివారము | 46 |
| సోమవారము | 56 |
| మంగళవారము | 45 |
| బుధవారము | 59 |
| గురువారము | 66 |
| శుక్రవారము | 78 |
| శనివారము | 62 |

మొదటి తరగతి.

వీరు తలంచిన పనులు కాగలవు. కాని అనేక అవాంతరములు కష్టములు సంభవింప గలవు. తలంచిన దానికన్న కొన్ని దినము లాలస్యమగును. తుదకు జయము చేకూరును.

1, 2, 4, 7, 11, 14, 15, 16, 19, 22, 23, 28

ఇందులో 4,16,22 సంఖ్యలకు మాత్రము కొన్ని అవాంతరములు, విఘ్నములు రాగలవు. పిమ్మట జయము. కొంచెము ప్రయాస, ధనవ్యయము నుండును.

రెండవ తరగతి.

వీరుతలంచినవి వెనువెంటనే జఱుగును. ఇతరులుసహాయ మొనరించెదరు. అధికారము చేకూరకలదు. జనవశీకరణ శక్తియుండును. ఏకార్యము కొరకు యత్నించినను జయము చేకూరును. ధనము, అనుకొనిన దానికన్న నెక్కువ ఖర్చగును. దూర ప్రయాణము తటస్థించును.

6, 9, 12, 20, 21, 24, 25, 27,

ఇందులో, 24, 27, సంఖ్యలకు వెనువెంటనే జయము, ప్రత్యేకముగా భూవిషయములలో యోగించును. స్త్రీమూలముగా లాభము.

---

మూడవ తరగతి.

వీరుతలంచినవి వెంటనే జరుగక అనేక కష్టములకు లోనుగావలసి వచ్చును. తుదకు నిరాశ జెందిన తరువాత కాని, దీర్ఘకాలము గడచిన పిమ్మటకాని సగము జరుగ వచ్చును. దానికి అనేక విధములగు పోటీ లుండకలవు. తీవ్రమగు ప్రతిఘటనయుండును. శూద్రుల వలనకాని మరి ఇతరుల వలనగాని తలవని తలంపుగా నపకారములు జరుగును.

3, 5, 8, 10, 13, 17, 18, 26, 29, 30.

ఇందులో 8, 13, 26 సంఖ్యలకు మిక్కిలి ప్రయాస అగును. ధనవ్యయ మగును. అనేక కష్టములు రాగలవు.

---

ఉదాహరణ:—

| | |
|---|---|
| 30 అంకెలలో కోరినసంఖ్య | 28 |
| ఆనాటివారము, గురువారము— | 66 |
| కోరినది అబ్బయ్యశాస్త్రి- మొదటి అక్షరము, ఆంగ్లములో **A** | 1 |
| మొత్తం | 95 |

ఈ మొత్తమును 30 పెట్టి భాగించుము. శేషము 5. ఈ 5వ సంఖ్య 3వ తరగతిలో నున్నది. కనుక మూడవతరగతి చూచి ఫలితము చెప్పవలెను.

(30 పెట్టి భాగించగా శేషము లేకపోయిన, భాగించగా వచ్చిన సంఖ్యనే తీసుకొన వలెను.

ఉదా:- 30 ) 120 ( 4 = 4 సంఖ్య.

120

---

0

గృహ సంఖ్యలు:—

గృహ సంఖ్యలనగా ఇండ్లకువేయు జనాభాకై వేయు సంఖ్యలుగాక, ఇండ్లకు వరుసగావేయు (నంబర్లు) సంఖ్యలు. వార్డునంబరు అనవసరము.

| | | |
|---|---|---|
| ఉదా:- | 3 | వార్డు సంఖ్య |
| | 569 | గృహ ,, |

1, 10, 19, 28, జనన తేదీలు.

1. గృహ సంఖ్యలో నున్న అంకెలనన్నింటిని వరుసగా కూడి ఏకసంఖ్యగా చేసిన ( Single digit ) 4 వచ్చిన గృహ సంఖ్యలు, ఈ పై తేదీల వారికంతగా యోగించక, కష్టములకు బాలగుదురు.

| | | |
|---|---|---|
| ఉదా:- | 4 | వార్డు నంబరు |
| | 319 | గృహ సంఖ్య |

$$3 + 1 + 9 = 13; \quad 1 + 3 = 4$$

28 తేదీవారికి మాత్రము మిశ్రమముగా నుండును.

2. గృహ సంఖ్యను, ఏకసంఖ్యగాజేసిన 9 వచ్చు గృహములలో నివసించు పై తేదీలవారికి, ఆకస్మిక ప్రమాదములు కలుగుచుండును.

3. ఏకసంఖ్యగా 8 వచ్చిన ఒకొక్క సమయమునందు కుటుంబనష్టములు, అధికారులతో తగవులాటలుగాని, అభిప్రాయ భేదములుకాని కలుగును. విరోధము లెక్కువ.

4. ఏకసంఖ్యగా, 5, 6, 7 వచ్చిన సుఖములు, అధికారాది లాభములు మొదలగు సుయోగములు కలుగును.

2, 11, 20, 29, ( జనన తేదీలు. )

1. గృహ సంఖ్యను యేకసంఖ్యగా జేసిన 9 సంఖ్యవచ్చిన గృహములో ఈ పై తేదీలలో జనన మొందిన వారికి నివసించిన సర్వవిధములగు సుఖములు. ప్రపంచ పరిస్థితుల యందను కూలము, యత్న కార్య సాఫల్యములు నుండగలవు.

2. గృహ సంఖ్య 8 ఏకసంఖ్యగావచ్చిన, ఉద్యోగ భంగము, ధన, భూ, కుటుంబములలో నష్టములు జరుగ గలవు.

3. గృహసంఖ్య 7 వచ్చిన యింటిలో నివసించిన మిశ్ర ఫలితములు, అనగా, కొంతకాలము సుఖముగాను, కొంత కాలము కష్టముగాను నుండును. ( Good and Bad )

3, 12, 21, 30.

గృహసంఖ్యను ఏకసంఖ్యనుగా జేసిన, 6, లేక 9 సంఖ్యవచ్చిన, ఆయింటి యందు పై తేదీల వారుండిన, విచారము

లన్నియు దొలగి, సర్వ సుఖములు అనుభ వించుచు ప్రపంచ ములో పేరు, ప్రఖ్యాతులు కలిగి, యుందురు. మఱియు 9 సంఖ్య యింటి యందుండిన, అధికారము చేకూరును. ఆవర కున్న విరోధములు సమసి పోవును. ఎన్ని దినములనుండియో యత్నించుచున్న కార్యముల యందు జయములు కలుగును. పై తేదీలవారు వ్యాపారము లొనరించు వారైన, వారికి ( 9 సంఖ్యయిల్లు) బాగుగా కలిసివచ్చి, ఆవరకు నష్టములున్న, అవన్నియు సమసిపోయి ధనవంతులు కాగలరు. వ్యవసాయ దారులైన మరికొంత భూమి కలసి వచ్చును.

6 వ సంఖ్య కలిగిన యింటియం దుండిన అన్ని విషయ ములలో యోగించును కాని, యింటిలో స్త్రీల కెక్కువ అధికారముండి స్త్రీ ఆస్తిని అనుభవించువా రగుదురు. ఆరు మాసములలో (ప్రవేసించిన) కళత్రమునకుగాని స్త్రీలకుగాని కొంత సుస్తి చేయును. పిమ్మట బాగుండును. అకస్మాద్ధన లాభము కలుగును. లాటరీలు మొదలగు వానియందు లాభము లుండకలవు. మఱియు కొంత స్త్రీసంబంధ మగు తగవులాటలు, తన్మూలవలమున కొంత మనోకష్టము కలుగ వచ్చును. స్త్రీ సంతానాభివృద్ధి యుండును.

మీరు 4 లేక 8 సంఖ్య వచ్చిన యిండ్లయం దెంత మాత్రము కాపురము చేయకూడదు. ఒకవేళ నుండిన హవాన

ప్రమాదములు, క్రిందపడుటవలననో రణముల వలననో, లేక యితర మేహజాడ్యముల వలననో బాధ పడవలసినవా రగుదురు. పై తేదీలవారు బ్రాహ్మణులేమైన, యీసంఖ్యల యిండ్లయందు కాపురముండిన ఏమియు అనుకూలించక ఉద్యోగ, వ్యాపారభంగములు, ప్రపంచ విషయములలో నేమియు ననుకూలముగా నుండకపోవుట, ధననష్టము, అవ మానములు కలుగ గలవు. అనగా వీరు 152, 260, 251, 305, యీ సంఖ్యలలో నెంతమాత్రము కాపురము చేయ కూడదు. 193, 157, 652 యీసంఖ్యలు మంచివి కాదు కాని పక్షాంతరములో బ్రవేసించ వచ్చును. ఫలితము మిశ్రమముగా నుండును. (Rise and Fall)

54, 126, 363, 630 ఈసంఖ్యలు మంచివి. ముఖ్యముగా చివరసంఖ్య (630) చాలా మంచిది.

267, 366, 168. ఇవి లాభనష్టములు రెండును సమానముగా నుండును.

4, 13, 22, 31.

1. గృహసంఖ్య ఏక సంఖ్యగా 2, 8 వచ్చిన గృహ ములు వీరల కెంతమాత్రము నుపయోగించక సర్వవిధములగు కష్టములు సంభవించ గలవు. మహమ్మదీయుల వలన నష

కారములు. ఇంటివారలతో తగవులాటలు. అనారోగ్యము. 13 వ తేదీన జనన మొందినవారు 8 ఏకసంఖ్యగా వచ్చిన గృహమునందున్న నుద్యోగ భంగములు కలుగును.

2. గృహసంఖ్య, 5, 7 వచ్చిన గృహమందునివసించిన, సంతానములేనివారికి సంతానముకలుగును, కాని, పుత్రసంతాన మాలస్యముగా గలుగును. బాగుగా యోగించును. వ్యాపారస్థులకు మంచిది.

3. గృహసంఖ్య, 1, 3, 6 ఏకసంఖ్యగా వచ్చిన ఇంటి యందుండిన మిశ్రమ ఫలితముగా నుండును. ప్రవేసించిన అయిదుమాసముల వరకు బాగుండదు. పిమ్మట బాగుండును.

ప్రత్యేకముగా, 4, 13, 22, 31, తేదీలుకలవారుగృహ సంఖ్యల విషయములో శ్రద్ధవహించుట మేలని సంఖ్యా శాస్త్రజ్ఞుల అభిప్రాయము.

## 5, 14, 23.

1. వీరలకు 1, 8, ఏకసంఖ్యగావచ్చిన గృహములు చాలమంచివి. వ్యాపారస్తులీగృహములయందున్న బాగుగా యోగించును. ప్రత్యేకముగా, ఇనుము మొదలగులోహముల వర్తక మొనరించువారలకు మంచిది. లాభములు కలుగగలవు. పోలీసుశాఖయందున్న యుద్యోగులకు యోగించును.

2. ఈపై తేదీలలో జననమొందినవారికి, 2 ఏకసంఖ్యగా వచ్చినగృహములు నివాసయోగ్యములుకావు. కాపురముండిన యెడల దాయాదికలహములు, నష్టములు, కష్టములు కలుగ గలవు. ఉద్యోగమూలముగా నష్టముకలుగవచ్చును.

3. 1, 6, ఏకసంఖ్యగావచ్చిన గృహములు, మిశ్రమ ఫలితములనీయకలవు. అపాయములుండవు. సంతానసుఖ ముండును. వైశ్యుల కనుకూలము.

## 6, 15, 24.

1. వీరలు, 1, 4, 9 ఏకసంఖ్యగానున్న గృహములలో గాపురముండుట మంచిది. అన్నివిషయములయందును అను కూలము. స్త్రీ, ధనములు, స్త్రీ మూలముగా లాభములు కలుగును. లాటరీలవలనగాని, నిక్షేపాదులవలన గాని, ధన లాభముకలుగగలదు. కవులుగాని, చిత్రకారులుగాని, యీ యిండ్లయందుండిన సద్గ్రంథములు వ్రాయుదురు. గౌరవములు చేకూరును. న్యాయవాదులకు యోగించును కొందఱకు స్త్రీ మూలముగా గొన్నికష్టములు ప్రారంభములో గలుగ గలవు. తరువాత యోగము.గృహసంఖ్య 7, 8,ఏకసంఖ్యగా వచ్చిన, ఉపకారాపకారములుండును. పైఅధికారులవలన గాని, ఉన్నతాభిప్రాయములు కలిగిన ధనవంతుల వలనగాని సహాయములు జరుగగలవు. ధనవ్యయ మెక్కువగానుండును.

ప్రవేశించిన నాలుగుమాసములకు శుభములు చేకూరును. 21 నెలలుదాటిన తదుపరి అపకారములు. మూడుసంవత్సరములు వెళ్ళినతదుపరి అధికారయోగము.

3. 3, 5 ఏకసంఖ్యగా వచ్చిన అంతగా కలిసిరాక ఋణబాధలు, వ్యాపార మొనరించు చుండిన నష్టములుకలుగగలవు. జాగరూకులై యుండుట మంచిది. మఱియు యింజనీయర్లు కాపురముండిన మోటారు ప్రమాదములకు లోనగుదురు. చావు తప్పి కన్ను లొట్టపోవు నంతటి యవస్థ సంభవించును.

## 7, 16, 25

ఈ తేదీలు గలవారు 4 ఏకసంఖ్యగానుండిన గృహముల యందుగాక, యితర సంఖ్యలు కల యేగృహమునందుండినను అనుకూలించును. వీరల జీవితములే మిశ్రమ ఫలితముగా నుండును. కనుక యెక్కడ కాపుర మున్నను నొక విధముగా నుండును. వీరల భవిష్యత్తు వీరేనిర్ణయించుకొన వలెను. పరగృహ, పరదేశ నివాసములుండి, పరాన్న, పరధనములు కొంతవరకు ననుభవించు చుందురు.

ఈ మూడు తేదీలలో 16 వ తేదీ వారదృష్టవంతులు వీరికి పరులసాయ మెక్కుడుగా నుండి స్వవృత్తిమూలము జీవించు చుందురు. గృహసుఖములే వీరికి తక్కువగా నుం

కలవు. కాని 16 వ తేదీన జనన మొందినవారు ప్రత్యేకముగా 13 నెంబరుగల యింటియందు మాత్రము కాపురముండ కూడదు. ఏమియు కలిసిరాదు.

## 8, 17, 26.

1. వీరలకు 3 ఏకసంఖ్యగా వచ్చిన గృహములలో గాపుర ముండుట అంత మంచిదికాదు. విరోధములు, సంతాన నష్టములు వుండును. చోరబాధలు, ఇంటిలో వారు ధనము దొంగిలించుకొని పోవుట జరుగును.

2. ఏకసంఖ్యగా 6 వచ్చిన యింటిలో నుండిన ప్రపంచ పరిస్థితులలో అనుకూలములు. పరులవలన ధనసహాయములు కోర్టు వ్యవహారములలో జయములు, భూములవలన ధన రాబడి విశేషముగా నుండును. యత్నకార్య సాఫల్యముండును. పోలీసు, పోస్టలుశాఖ వారికి మంచిది.

3. ఏకసంఖ్యగా 4 వచ్చిన ఇంటియందుకూడ కాపుర మొనరించవచ్చును. అపాయములుండవు కాని కలిసిరాదు. కళత్రమువిూద అనురాగము తక్కువ. సంచారము లెక్కువ.

## 9, 18, 27.

ఈ తేదీలవారు. 3, 6, ఏకసంఖ్యగావచ్చిన సంఖ్యగల ఇండ్లయందు కాపురమొనరించిన, అనేక శుభములు చేకూర

గలవు. ప్రభుత్వోద్యోగుల కుద్యోగములో ననుకూలించును. వర్తకము చేయువారలకు లాభములుండగలవు.

1, 4, 8 సంఖ్యలుగా వచ్చిన గృహములలో నుండిన ఋణములపాలయి, ఆస్తియంతయు పోగొట్టు కొందురు. హత్యలు జరిపించుటలో, కాబడుటలో గావచ్చును. కత్తుల వలన గాయములు, రాచకురుపులు, మొదలగు వానివలన బాధలు కలుగవచ్చును.—

షరా:— ఈ పైసంఖ్యలే, ఆయా తేదీలలో జనియించిన వారలకు, మోటారుకారు నెంబరులనుగూడ ఇంచుమించుగా వర్తించును. కనుక పాఠకులుగమనింప ప్రార్థితులు. రెండవ పుస్తకములో వీనిగూర్చి వ్రాసితిని.

★

## వ్యాపారము లొనరించువారు, తమ కంపెనీలకు పేరుపెట్టుకొను విధానము

తాము నామకరణముచేయ తలంచుకొనిన కంపెనీ పేరును, ఆంగ్లభాషలో వ్రాసుకొని, ప్రథమములో వ్రాసిన ఆంగ్లాక్షరములకుగల సంఖ్యలనుబట్టి సంఖ్య నేర్పరచుకొని, తమ కనుకూలమో, ప్రతికూలమో నిర్ణయించవలెను.

పేరులోనున్న అక్షరముల సంఖ్యలను అన్నింటిని కలిపి యేకసంఖ్యగా చేయవలెను.

ఉదా:— "The Popular Home Industries."

The: T 4, H 5, E 5 = 4 + 5 + 5 = 14

Popular: P 8, O 7, P 8, U 6, L 3, A 1, R 2
= 8 + 7 + 8 + 6 + 3 + 1 + 2 = 35

Home: H 5, O 7, M 4, E 5 = 5 + 7 + 4 + 5 = 21

Industries; I 1, N 5, D 4, U 6, S 3, T 4, R 2, I 1, E 5, S 3
= 1 + 5 + 4 + 6 + 3 + 4 + 2 + 1 + 5 + 3 = 34

104

104 = 1 + 0 + 4 = 5.

ఈ 5 సంఖ్య వర్తకమున కుపయోగించును. కొన్ని వత్సరములవఱకు వ్యాపార మవిచ్ఛిన్నముగా సాగగలదు. కొంత కాలము కడచిన తదుపరి భాగస్వాములుండిన నభిప్రాయ భేదము లుండవచ్చును. కాని ధనలాభ ముండును.

## వ్యాపారముల కనుకూలమగు సంఖ్యలు.

5, 6, 9 సంఖ్యలు వర్తకమునకు మంచివి. ఈసంఖ్య లుండినయెడల విశేష మగు లాభములు తీయుదురు. కొన్ని సంవత్సరములు వ్యాపారము సాగును.

5 సంఖ్యలో ధనలాభముండును కానిభాగస్వాములలో నభిప్రాయ భేదములు కలుగగలవు. 1, 2, 7 మిశ్రమము. కొంతకాలము లాభము, కొంతకాలము నష్టము కలుగును. దీర్ఘకాలము వర్తకముండును. ప్రారంభించిన సంవత్సరములోనే కొందఱ కనుకూలమో, ప్రతికూలమో తేలును.

3 సంఖ్య మధ్యమము. బ్రాహ్మణుల కుపయోగించును కాని, పరులవలన నష్టములు సంప్రాప్తించగలవు. బ్రాహ్మణేతరులకంతగా యోగించదుకాని, నష్టముమాత్రము రాదు. బ్రాహ్మణ భాగస్వాములైన యోగించును.

4, 8 ఇవి సామాన్యముగా యోగించవు. మహమ్మదీయులకు, పాశ్చాత్యులకు పూర్తిగా యోగించును. 8, 17, 22, 26. జనన తేదీలు కలిగినవారికి మాత్రమనుకూలము.

# తేదీ లలో అనుకూలములు, మిశ్రమములు ప్రతికూలములు

| జనన తేదీ | అనుకూల తేదీలు | మిశ్రమ తేదీలు | ప్రతికూల తేదీలు |
|---|---|---|---|
| 1 | 6, 24, 27 | 1, 4, 9, 15 | 8, 17, 26, 31 |
| 2 | 9, 18, 25, 30 | 3, 16, 20,22 | 4, 14, 23 |
| 3 | 6, 9, 18, 27 | 15, 20, 25 | 8, 17, 26, 28 |
| 4 | 8, 17, 26, 31 | 7, 9, 18, 27 | 3, 5, 13, 22 |
| 5 | 7, 14, 25, 30 | 10, 20, 23 | 18, 27, 28, 31 |
| 6 | 6, 15, 24, 27 | 4, 9, 16, 18 | 8, 13, 26 |
| 7 | 5, 7, 16, 25 | 4,13,24, 30 | 10, 17, 20, 28 |
| 8 | 4, 13, 16, 17,26 | 1, 15, 21 | 3, 6, 9, 23 |
| 9 | 3, 6, 18, 20, 27 | 2, 10, 25 | 4, 13, 17, 28 |
| 10 | 10, 15, 25, 31 | 6,13,21, 29 | 3, 14, 17, 26 |
| 11 | 2, 9, 11, 30 | 10,12,16,31 | 5, 14, 23 |
| 12 | 3, 12, 21, 30 | 1, 9, 18, 20 | 4, 8, 17, 26 |
| 13 | 4, 8, 13, 22 | 9, 24, 30,31 | 1, 20, 23, 29 |
| 14 | 5, 14, 25, 27 | 4,10, 24, 30 | 2, 20, 23 |
| 15 | 3, 6, 15, 18 | 9, 11, 30 | 1, 2, 4, 28 |
| 16 | 1, 4, 15, 20,27 | 2, 6, 9, 21 | 8, 13, 17, 26 |